గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 121, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, గురువారం - 06- జూన్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## కేంద్రంలో కింగ్ మేకర్లుగా చంద్రబాబు, నితీశ్ కుమార్!

కేవలం 240 సీట్లతో మ్యాజిక్ ఫిగర్ కు దూరంగా నిలిచిన బీజేపీ
ప్రభుత్వ ఏర్పాటుకు కీలకంగా మారిన ఎన్డీయే భాగస్వాములు చంద్రబాబు, నితీశ్ కుమార్
ఇండియా కూటమి నేతలు టీడీపీ, జేడీయూతో టచ్‌లో ఉన్నారన్న వార్తలతో కలకలం
తాము ఎన్డీయేతోనే ప్రయాణిస్తామన్న నారా లోకేశ్




ఢిల్లీ : దేశంలో బీజేపీకి ఎదురేలేదన్న ప్రచారపు హోరు నడుమ జరిగిన పార్లమెంటు ఎన్నికల తరువాత పరిస్థితి ఒక్కసారిగా తిరగబడింది. కాంగ్రెస్ కు మిగతా..2లో

## చంద్రబాబు ఆహ్వానిస్తే ప్రమాణ స్వీకారానికి వెళతా...

- తర్వాత ప్రత్యేక హోదాపై మాట్లాడుతా!: రేవంత్ రెడ్డి
- రాహుల్ గాంధీ ప్రత్యేక హోదా ఇవ్వడానికి కట్టుబడి ఉన్నారన్న రేవంత్ రెడ్డి
- ఈ అంశంపై పార్టీలో చర్చించాక చంద్రబాబుతో మాట్లాడుతానని స్పష్టీకరణ
- ఏపీలో ఎవరు వచ్చినా సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకుంటామని ముందే చెప్పానన్న సీఎం




హైదరాబాద్: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తనను ప్రమాణ స్వీకారానికి ఆహ్వానిస్తే తప్పకుండా వెళతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వడానికి కట్టుబడి ఉన్నారన్నారు. అయితే ఈ అంశంపై పార్టీలో చర్చించాక చంద్రబాబుతో మాట్లాడుతామన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా చట్టబద్ధతతో కూడుకున్న హామీ అని వెల్లడించారు. తాను కాంగ్రెస్ పార్టీ సూచనల మేరకే నడుచుకుంటానని వ్యాఖ్యానించారు. ఏపీలో ఎన్డీయే కూటమి విజయం సాధించింది. చంద్రబాబు త్వరలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ఏ ప్రభుత్వం వచ్చినా సామరస్యంగా రాష్ట్ర సమస్యలు పరిష్కరించుకుంటామని గతంలోనే చెప్పానని గుర్తు చేశారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి రేవంత్ రెడ్డి వెళ్తారా?.. ఆయన సమాధానమిదే..

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీకి ఎన్నికలకు మించి ఓట్లు వచ్చాయని టీపీసీసీ చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తమకు 41 శాతం ఓట్లు వచ్చాయని చెప్పారు. తమ పరిపాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని భావిస్తున్నామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని చెప్పారు. రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..

## ఏపీలో అధికారంలోకి టీడీపీ..
## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రియాక్షన్ ఏమంటే..?




హైదరాబాద్ : తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. వంద రోజుల పాలన తర్వాత కాంగ్రెస్ పార్టీకి మంచి ఫలితాలు వచ్చాయన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కన్నా.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇది ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకమే కారణమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనకు రెఫరెండంగా ఎన్నికలకు వెళ్లామని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 39.5 శాతం ఓట్లు వచ్చాయని.. వాటి కన్నా లోక్‌సభ మిగతా..2లో

## ఫీనిక్స్‌లా తిరిగిలేస్తాం..

- ఎట్టిపరిస్థితుల్లోనూ కుంగిపోయేది లేదు
- పార్లమెంట్ ఫలితాలు నిరాశ పరిచాయి
- ప్రజాసమస్యలపై పోరాడుతూనే ఉంటాం
- 24 ఏండ్లలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశాం
- రెండుసార్లు ప్రభుత్వాలను ఏర్పాటుచేశాం
- రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజం
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




హైదరాబాద్, : లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు ఎక్స్ వేదికగా మంగళవారం స్పందించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు నిరాశపరిచాయని తెలిపారు. ఫీనిక్స్ పక్షిలాగా తిరిగి లేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ స్థాపించిన 24 ఏండ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో రకాల ఎత్తుపల్లాలను చూశామని గుర్తుచేశారు. అద్భుతమైన విజయాలతో పాటు అనేక ఎదురుదెబ్బలు ఎదురొన్న అనుభవం పార్టీకి ఉన్నదని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీగా తమకు తెలంగాణ రాష్ట్రాన్ని మిగతా..2లో

## 17వ లోక్ సభను రద్దు చేస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నోటిఫికేషన్ జారీ



సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం
మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఎన్డీయే
లోక్ సభను రద్దు చేయాలంటూ రాష్ట్రపతికి కేంద్ర క్యాబినెట్ సిఫారసు

ఢిల్లీ: సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించిన నేపథ్యంలో, కేంద్రంలో మూడో పర్యాయం నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడనుంది. నూతన ప్రభుత్వ ఏర్పాటుకు వీలు కల్పించేలా లోక్ సభను రద్దు చేయాలన్న కేంద్ర క్యాబినెట్ సిఫారసును తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 85 (2) (బి) ప్రకారం తనకు ఉన్న విశేష అధికారాలను ఉపయోగించి 17వ లోక్ సభను రద్దు చేస్తున్నట్టు నోటిఫికేషన్ జారీ చేశారు. ప్రధాని పదవికి నరేంద్ర మోదీ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

## ప్రత్యేక హోదా కోసం పట్టుబట్టండి...



## భారత్‌తో మరింత బలమైన బంధం.. మోదీకి దేశాధినేతల శుభాకాంక్షలు




## ప్రధానమంత్రి పదవికి నరేంద్ర మోదీ రాజీనామా.. వెంటనే ఆమోదించిన రాష్ట్రపతి..!



ఢిల్లీ: నరేంద్ర మోదీ బుధవారం (జూన్ 5) తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాష్ట్రపతి భవన్‌కు చేరుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా సమర్పించారు. అలాగే, 17 వ లోక్‌సభను రద్దు చేయాలని రాష్ట్రపతి ముర్ముకు సిఫారసు చేశారు మోదీ. రాష్ట్రపతి దీనిని అంగీకరించి, తాత్కాలిక ప్రధానమంత్రిగా కొనసాగాలని కోరారు. ప్రధాని మోదీ, రాష్ట్రపతి ముర్ము మధ్య భేటీకి సంబంధించిన దృశ్యాలు వెలువడ్డాయి. ఢిల్లీలో ఎన్డీఏ సమావేశానికి ముందు ప్రధాని మోదీ తన రాజీనామాను అధ్యక్షుడు ముర్ముకు సమర్పించారు. ప్రధాని పదవికి రాజీనామా చేసిన మోదీ, జరిగే ఎన్డీఏ కూటమి సమావేశంలో మరోసారి ఆయన్ను పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నుకుంటారు. 17 వ లోక్‌సభను రద్దు చేయాలని రాష్ట్రపతి ముర్ముకు సిఫారసు చేశారు మోదీ.

మిగతా..2లో

## భారత ఎన్నికల నిర్వహణను ప్రశంసించిన అమెరికా



భారత లోక్‌సభ ఎన్నికలను ప్రజాస్వామ్య చరిత్రలో అతిపెద్ద కసరత్తుగా కితాబు
ఎన్నికల ఫలితాలపై తాము వ్యాఖ్యలు చేయబోమన్న అగ్రరాజ్యం
ఎవరు గెలిచినా భారత్‌తో సత్సంబంధాలు కొనసాగుతాయని వ్యాఖ్య
భారత ఎన్నికల్లో యూఎస్ సహా విదేశీ శక్తులు జోక్యం చేసుకున్నాయన్న ఆరోపణలు
ఆరోపణలను ఖండించిన అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్

ఢిల్లీ: ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఎన్నికల నిర్వహణపై అమెరికా ప్రశంసల వర్షం కురిపించింది. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా ముగించిన భారత ప్రభుత్వానికి, దేశ ప్రజలకు అభినందనలు తెలియజేసింది. అయితే ఎన్నికల ఫలితాలపై తాము వ్యాఖ్యలు చేయబోమని, ఎవరు గెలిచినా భారత్‌తో సత్సంబంధాలు కొనసాగిస్తామని అమెరికా మిగతా..2లో

## గెలుపు ఓటములపై నోటా ప్రభావం..
## మెజారిటీ కన్నా నోటాకు పడ్డ ఓట్లే ఎక్కువ




మహారాష్ట్రలో 48 ఓట్లతో గెలిచిన అభ్యర్థి.. అక్కడ నోటాకు 15 వేల ఓట్లు
కేరళలో 684 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి విజయం.. నోటాకు 9 వేలకు పైగా ఓట్లు
ఛత్తీస్ గఢ్ లో 18 వందల ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి..
ఇక్కడ 18 వేల మందికి నోటా మీట నొక్కారు

ఢిల్లీ : లోక్ సభ ఎన్నికల్లో అభ్యర్థుల తలరాతలను నోటా మార్చేసింది. 'నన్ ఆఫ్ ది ఎబౌవ్' అంటూ ఓటర్లు నొక్కిన మీటతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటమి పాలయ్యారు. నోటాకు పడ్డ మిగతా..2లో

## నా కుటుంబ సభ్యులే 22 మంది..
## నాకొచ్చినవి నాలుగు ఓట్లు...




ఎన్నికల్లో కుట్ర జరిగిందని పాల్ ఆరోపణ
విశాఖలో తొలి నుంచీ తానే లీడ్‌లో ఉన్నానని అధికారులు కూడా చెప్పారన్న పాల్
చాలా బూత్‌లలో తనకు ఒక్క ఓటు కూడా పడలేదని ఆవేదన
రీపోలింగ్ కోసం కోర్టుకెళ్లానని తెలిపిన ప్రజాశాంతి పార్టీ చీఫ్

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఎన్నికల్లో తన దండయాత్రను కొనసాగిస్తున్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఏపీలోని మిగతా..2లో

# కేంద్రంలో కింగ్ మేకర్లుగా చంద్రబాబు, నితీశ్ కుమార్!

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ కు నూతన జవసత్వాలు రాగా రాజకీయ దురంధరులుగా పేరుపడ్డ చంద్రబాబు, నితీశ్ కుమార్‌లు మరోసారి కేంద్రంలో కింగ్ మేకర్లుగా మారారు. బీజేపీకి సొంతంగా మెజారిటీ రాని కారణంగా ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటు, మనుగడకు కీలకం కానున్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మ్యాజిక్ ఫిగర్ 272 కాగా, బీజేపీ 240 సీట్లు, టీడీపీ 16, నితీశ్ కుమార్ సారథ్యంలోని జేడీయూ 12 సీట్లు దక్కించుకున్నాయి. ఇతర భాగస్వాములను కూడా కలుపుకుంటే ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటవడం లాంఛనమే. అయితే, విపక్ష ఇండియా కూటమి నేతలు టీడీపీ, జేడీయూతో సంప్రదింపులు నిన్నంటి నుంచే సంప్రదింపులు మొదలెట్టారన్న వార్తలతో ఒక్కసారిగా కలకలం రేగింది. భవిష్యత్తు కార్యాచరణపై ఇండియా కూటమి నేతలతో చర్చలు చేపడతామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించడం ఉత్కంఠ మరింత పెంచేసింది. కొత్త పార్టీలను కూటమిలోకి ఆహ్వానించడంపై కూడా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "కూటమి భాగస్వాములతో మాట్లాడే వరకూ కొత్త పార్టీల చేరిక గురించి ఏమీ చెప్పలేము. ఏం జరుగుతుందో చూద్దాం. అన్నీ ఇప్పుడే చెప్పేస్తే ప్రధాని మోదీ అప్రమత్తమయ్యే ప్రమాదం ఉంది" అని ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక, కేంద్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన అనుభవం టీడీపీ అధినేత చంద్రబాబు సొంతం. హెచ్‌డీ దేవెగౌడ, ఐకే గుజ్రాల్ ప్రధానులు కావడంలో ఆయన పాత్ర ఉంది. పార్టీలకు అతీతంగా జాతీయస్థాయి నేతలతో చంద్రబాబుకు అనుబంధం ఉంది. అయితే, తాము ఎన్డీయేతోనే ఉంటామని సీనియర్ టీడీపీ నేత నారా లోకేశ్ ఇప్పటికే ప్రకటించారు. నితిశ్ కుమార్ రాజకీయ జీవితం ముగిసిందనుకుంటున్న తరుణంలో తాజా ఎన్నికలు ఆయనను కింగ్ మేకర్‌ను చేశాయి. ఇండియా కూటమి భాగస్వాములతో పొసగక నితీశ్ కుమార్ ఎన్నికలకు ముందు ఎన్డీఏతో జట్టుకట్టిన విషయం తెలిసిందే. తన రాజకీయ ప్రాధాన్యాల విషయంలో స్పష్టంగా ఉండే నితీశ్ కుమార్ తదుపరి ఏం చేస్తారన్నది ఉత్కంఠగా మారింది.

## మోదీ ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు

ఢిల్లీ : దేశ ప్రధానిగా మూడోసారి నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇందుకోసం ముహూర్తం ఫిక్స్ అయింది. జూన్ 8న ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో ప్రమాణస్వీకార మహోత్సవం జరగనుందని తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్‌డీఏ కూటమి నేతలు హాజరుకానున్నారు. ఇక 2014 తరువాత తొలిసారిగా బీజేపీ మ్యాజిక్ ఫిగర్ 272ను దాటలేక పోయింది. మంగళవారం వెలువడిన ఫలితాల్లో బీజేపీకి సొంతంగా 240 సీట్లు రాగా, మిత్రపక్షాలతో కలిసి ఎన్‌డీఏ 293 స్థానాల్లో గెలిచింది. ఇప్పుడు ఎన్‌డీఏ కూటమి పక్షాల మద్దతుతోనే ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీంతో దేశంలో మరో ఐదేళ్లు మోదీ 3.%ా% పాలన సాగనుంది. ఇదిలాఉంటే.. ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించి బుధవారం సాయంత్రం 4 గంటలకు ఢిల్లీలో ఎన్‌డీఏ మిత్రపక్షాల కీలక సమావేశం జరగనుంది. ఈ సమావేశంకు ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు, ఎన్‌డీఏ పక్ష పార్టీల నేతలు పాల్గొంటారు. ఏపీ నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ సమావేశంకు హాజరవుతున్నారు. బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతుగా ఎన్‌డీఏ పక్ష నేతలు లేఖలు ఇవ్వనున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమి కూడా లోక్‌సభ ఎన్నికల్లో మంచి సీట్లు సాధించింది. కానీ ఎన్‌డీఏ కూటమిని మాత్రం ఓడించలేకపోయింది. నిన్నటి ఫలితాల్లో ఇండియా కూటమికి 234 సీట్లు వచ్చాయి. మ్యాజిక్ ఫిగర్ 272. దీంతో ఎన్‌డీఏ కూటమి మరోసారి ప్రభుత్వ ఏర్పాటు చేయనుంది.

# ఫీనిక్స్‌లా తిరిగిలేస్తాం...

మొదటి పేజి తరువాయి

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు నిరాశపరిచాయని తెలిపారు. ఫీనిక్స్ పక్షిలా గా తిరిగి లేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ స్థాపించిన 24 ఏండ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో రకాల ఎత్తుపల్లాలను చూశామని గుర్తుచేశారు. అద్భుతమైన విజయాలతోపాటు అనేక ఎదురుదెబ్బలు ఎదుర్కొన్న అనుభవం పార్టీకి ఉన్నదని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీగా తమకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి మించిన గౌరవం, విజయం మరేది లేదని పేర్కొన్నారు. గతంలోనూ ఇలాంటి ఎదురుదెబ్బలు తిన్నప్పటికీ ప్రజాదరణతో బీఆర్ఎస్ పుంజుకున్న సందర్భాలెన్నో ఉన్నాయని గుర్తుచేశారు. తెలంగాణ సాధించటంతోపాటు ప్రాంతీయ పార్టీగా రెండుసార్లు అద్భుతమైన మెజార్టీ 2014 లో 63 సీట్లు, 2018లో 88 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. ప్రస్తుత శాసనసభలోనూ మూడోవంతు సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ కొనసాగుతున్నదని తెలిపారు. 'రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమే. గెలిచినప్పు డు పొంగిపోవద్దు, ఓడినప్పుడు కుంగిపోవద్దని మా పార్టీ అధినేత కేసీఆర్ ఎప్పుడూ చెప్తుంటారు. బీఆర్ఎస్ పార్టీ అదే సిద్ధాంతాన్ని పాటిస్తుంది' అని కేటీఆర్ గుర్తుచేశారు. 'పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు కచ్చితంగా మమ్మల్ని నిరాశ పరిచాయి. అయితే, ఎట్టిపరిస్థితుల్లోనూ కుంగిపోయేది లేదు. ఎప్పటిలాగే ప్రజాసమస్యలపై పోరాడుతూనే ఉంటాం. ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వానికి వారి బాధ్యతను గుర్తు చేస్తూనే ఉంటాం. ఫలితాలతో సంబంధం లేకుండా ప్రజాక్షేత్రంలో తెలంగాణ ప్రజల తరఫున పోరాడుతూనే ఉంటాం' అని చెప్పారు. తెలంగాణ ప్రజల గొంతుక బీఆర్ఎస్ అని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పై తెలంగాణ ప్రయోజనాల కోసం అటు కేంద్రంతోనూ పోరాటం కొనసాగిస్తూనే ఉంటామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరింతగా కష్టపడి మళ్లీ ఉన్నత శిఖరాలకు చేరుకుంటామని, ఫీనిక్స్ పక్షిలాగా తిరిగి పుంజుకుంటామని కేటీఆర్ ధీమా వ్యక్తంచేశారు.

# అహంకారం తలకెక్కితే ఇలాగే జరుగుతుంది

అమరావతి: ఏపీ ఎన్నికల్లో చారిత్రాత్మక రీతిలో 135 ఎమ్మెల్యే స్థానాలు, 16 ఎంపీ స్థానాలను టీడీపీ కైవసం చేసుకోవడం తెలిసిందే. చాలాచోట్ల టీడీపీకి భారీ మెజారిటీలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, గెలిచిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేడు మంగళగిరిలో సమావేశమయ్యారు. అనేక సవాళ్లకు ఎదురొడ్డి నిలిచి పోరాడారంటూ విజేతలను అభినందించారు. గెలిచామని కాకుండా, ఇకపై ప్రజల కోసమే పనిచేయాలని కర్తవ్య బోధ చేశారు. ఈ ఎన్నికల ద్వారా ప్రజలు ఒక గొప్ప బాధ్యతను తమకు అప్పగించారని, ప్రజలు ఏ నమ్మకంతో ఓటేశారో, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చూసుకోవడమే టీడీపీ ప్రజాప్రతినిధుల తదుపరి లక్ష్యం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వైసీపీపై వ్యాఖ్యలు చేశారు. అహంకారం తలకెక్కినట్టు ప్రవర్తించారు... 151 సీట్లు కాస్తా 11 అయ్యాయి అని విమర్శించారు. ఇక, తనపై చాలా పెద్ద బాధ్యతలే ఉన్నాయని నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి ఒకవైపు, తాను యువగళం పాదయాత్రలో గుర్తించిన సమస్యలు మరోవైపు... వీటన్నింటిని పరిష్కరించాల్సి ఉంది అని వివరించారు. నిన్న ఎన్నికల ఫలితాల అనంతరం జరిగిన మీడియా సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ, నూతన ప్రభుత్వంలో తన పాత్ర ఏమిటన్నది చంద్రబాబు నిర్ణయిస్తారని వెల్లడించారు.

# భారత్‌తో మరింత బలమైన బంధం.. మోదీకి దేశాధినేతల శుభాకాంక్షలు




దిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రపంచవ్యాప్తంగా పలువురు దేశాధినేతలు శుభాకాంక్షలు తెలియజేశారు. భారత ప్రజల శ్రేయస్సుకు ఆయన కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తంచేశారు. మోదీ నేతృత్వంలోని భారత్‌తో సత్సంబంధాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో భాజపా 240 స్థానాల్లో గెలిచింది. దేశంలోకెల్లా ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్ 99 చోట్ల విజయం సాధించింది. ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన 272 సీట్లను సాధించింది. ఈ నేపథ్యంలో తెదేపా, జేడీయూ సహా ఇతర మిత్రపక్షాలతో కలిసి కేంద్రంలో భాజపా మళ్లీ అధికార పగ్గాలు చేపట్టేందుకు సిద్ధమైంది. "2024 భారత సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా మూడోసారి విజయం సాధించిన ప్రధానమంత్రి మోదీ, భాజపా, ఎన్డీయే కూటమికి అభినందనలు. భారత్, మాల్దీవుల ప్రజల శ్రేయస్సు, ప్రయోజనాల కోసం కలిసి పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం" – మహమ్మద్ ముయిజ్జు, మాల్దీవుల అధ్యక్షుడు "ఎన్నికల విజయంపై మోదీకి అభినందనలు. ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడుతున్న మీకు శుభాకాంక్షలు. ఇటలీ, భారత్ బంధాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తాం. ఇరు దేశాలు, ప్రజల శ్రేయస్సు కోసం సహకారంతో ముందుకెళ్తాం"– జార్జియా మెలోనీ, ఇటలీ అధ్యక్షురాలు "భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో సాధించిన పురోగతి, శ్రేయస్సుపై ప్రజలు విశ్వాసముంచారు. పొరుగుదేశంగా భారత్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు శ్రీలంక ఎదురుచూస్తోంది" – రణిల్ విక్రమ సింఘే, శ్రీలంక అధ్యక్షుడు "మూడోసారి చరిత్రాత్మక విజయం సాధించినందుకు ప్రధాని మోదీకి అభినందనలు. మీ నాయకత్వంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం అద్భుతమైన పురోగతిని సాధిస్తూనే ఉంటుంది. మారిషస్ – భారత్ ప్రత్యేక సంబంధాలు చిరకాలం కొనసాగాలి" – ప్రవింద్ కుమార్, మారిషస్ ప్రధాని "లోక్‌సభ ఎన్నికల్లో భాజపా, ఎన్డీయే వరుసగా మూడోసారి విజయం సాధించినందుకు ప్రధాని నరేంద్రమోదీకి అభినందనలు. భారత ప్రజల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య కసరత్తు విజయవంతంగా పూర్తయినందుకు సంతోషిస్తున్నాం" – ప్రచండ, నేపాల్ ప్రధాని "చరిత్రాత్మకంగా వరుసగా మూడోసారి విజయం సాధించిన నా మిత్రుడు ప్రధాని నరేంద్రమోదీ, ఎన్డీయేకి శుభాకాంక్షలు. ఉన్నత శిఖరాలకు ఎదుగుతున్న భారత్‌తో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం" – షెరింగ్ తోబ్గే, భూటాన్ ప్రధానిః

# చంద్రబాబు ఆహ్వానిస్తే ప్రమాణ స్వీకారానికి వెళతా...

మొదటి పేజి తరువాయి



సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో సీటును సాధించడంతో అసెంబ్లీలో తమ బలం 65కు చేరిందని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు బీఆర్ఎస్ నాయకులు ఆత్మబలిదానం చేసుకుని, అవయవాలను దానం చేశారని విమర్శించారు. బీజేపీ గెలిచిన 8 సీట్లలో బీఆర్ఎస్ 7 చోట్ల డిపాజిట్లు కోల్పోయిందని అన్నారు. సిద్దిపేట శాసనసభ నియోజకవర్గం పరిధిలో బీఆర్ఎస్‌కు అత్యధిక మెజారిటీ వచ్చేదని.. అయితే ఈ పార్లమెంట్ ఎన్నికలో హరీష్ రావు సిద్దిపేటలో వారి ఓట్లను బీజేపీకి బదిలీ చేశాడని ఆరోపించారు. సిద్దిపేట నుంచి బీఆర్ఎస్ ఓట్లను బీజేపీకి బదిలీ చేయడం ద్వారా.. మెదక్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థిని ఓడించారని మండిపడ్డారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 13 శాతం ఓట్లు వచ్చాయని.. ఇప్పుడు 35.5 శాతం ఓట్లు వచ్చాయని.. అదే సమయంలో బీఆర్ఎస్ ఓటు బ్యాంకు దారుణంగా పడిపోయిందని.. అంటే బీఆర్ఎస్ ఓట్లను బీజేపీకి బదిలీ చేసినట్టుగా స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. అందువల్లే తెలంగాణలోని 8 పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ గెలిచిందని అన్నారు. బీజేపీ గెలిచిన చోట్లలో ఒక మెదక్‌లో తప్ప అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయిందని చెప్పారు. మోదీ గ్యారంటీ మీద బీజేపీ ఎన్నికలకు వెళ్లిందని.. అయితే మోదీ గ్యారంటీని దేశ ప్రజలు తిరస్కరించారని రేవంత్ రెడ్డి అన్నారు. మోదీ గ్యారంటీకి ఉన్న వారంటీ పూర్తైపోయిందని, కాలం చెల్లిపోయిందని విమర్శించారు. అందుకే మోదీ ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసి.. మళ్లీ ప్రధాని పదవిని చేపట్టకూడదని డిమాండ్ చేస్తున్నట్టుగా చెప్పారు. రాముడి పేరు మీద యాచక వృత్తికి పాల్పడిన బీజేపీని అయోధ్య రామమందిరం ఉన్న ఫైజాబాద్ నియోజకవర్గంలోనే ప్రజలు ఓడించారని విమర్శించారు. తద్వారా బీజేపీ నాయకులకు దేవుడు కూడా గుణపాఠం చెప్పారని అన్నారు. మల్కాజ్‌గిరి సిట్టింగ్ స్థానంలో కాంగ్రెస్ ఓడిపోయిందని.. అదే పార్లమెంట్ పరిధిలోని తమకు లేని కంటోన్మెంట్ సీటును గెలుచుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇవన్నీ ప్రజా తీర్పులో భాగమని.. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తామని చెప్పారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ఏ సీటు గెలిచినా, ఏ సీటు ఓడినా అది తనదే బాధ్యత అని.. ఇందులో ఓటమి ఒకరి ఖాతాలో, గెలుపు తన ఖాతాలో రాసుకునే తత్వం తనది కాదని చెప్పారు. ఇప్పుడు వచ్చిన ఫలితాలు ఉగాది పచ్చడి మాదిరిగా ఉన్నాయని.. ఏది ఏమైనా ఉగాది పచ్చడి మంచిదని సరదాగా వ్యాఖ్యానించారు. ఏపీ ఎన్నికల ఫలితాలపై రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. "ప్రజలు ఇచ్చిన తీర్పును జగన్ స్వాగతించారు.. చంద్రబాబు కూడా స్వాగతిస్తున్నామని చెప్పారు.. వాళ్లు ఇద్దరు స్వాగతించిన తర్వాత నన్ను ఏం చెప్పామంటారు" అని అన్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి వెళ్తారా అనే ప్రశ్నకు రేవంత్ రెడ్డి సమాధానమిస్తూ.. "ఏ ప్రభుత్వం ఏర్పడిన ఆహ్వానం అందితే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. వ్యక్తిగా నేను నిర్ణయాలు తీసుకోవడానికి ఉండదు. పార్టీ సూచనల మేరకే నేను నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇది సిద్ధాంతపరంగా, రాజకీయపరంగా పార్టీ తీసుకోవాల్సిన నిర్ణయం. ఏ ప్రభుత్వం ఏర్పడిన (ఏపీలో) స్నేహపూర్వకంగా వాతావరణంలో సమస్యలను పరిష్కరించుకుంటామని నేను ముందే చెప్పాను.. ఈరోజు కూడా ఆ మాటకు కట్టుబడి ఉన్నాను.. ఏపీలో ఏ ప్రభుత్వం ఏర్పడిన ఆ ప్రభుత్వంతో సంప్రదింపులు చేపట్టి రాష్ట్ర సమస్యలను శాశత్వంగా పరిష్కరించుకుంటాం. ఉమ్మడి రాజధాని అంశం చట్టపరంగానే సమస్య పరిష్కారం అయిపోయింది. హైదరాబాద్ నగరం ఇప్పుడు తెలంగాణకు మాత్రమే రాజధాని. రెండు రాష్ట్రాల మధ్య నీటిపరంగా ఉన్న సమస్యలు, ఇతర సమస్యలను తప్పకుండా చర్చల ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తాం. మాకు బేషజాలు లేవు.. రాష్ట్రాభివృద్దే మాకు ముఖ్యం" అని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి అప్పుడు ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్ ప్రత్యేక హోదా ఇవ్వాలని చెప్పారని.. ఈ మాటకు, పార్లమెంట్‌లో చేసిన చట్టానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తమ నాయకుడు రాహుల్ గాంధీ చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఇది చట్టబద్ధతతో కూడుకున్న హామీ అని రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారని అన్నారు.

# ఏపీలో అధికారంలోకి టీడీపీ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రియాక్షన్ ఏమంటే..?

మొదటి పేజి తరువాయి

వంద రోజుల పాలన తర్వాత కాంగ్రెస్ పార్టీకి మంచి ఫలితాలు వచ్చాయ న్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కన్నా.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇది ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకమే కారణమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనకు రెఫరెండంగా ఎన్నికలకు వెళ్లామని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 39.5 శాతం ఓట్లు వచ్చాయని.. వాటి కన్నా లోక్‌సభ ఎన్నికల్లోనే కాంగ్రెస్ పార్టీకి 41శాతం ఓట్లు వచ్చాయని రేవంత్‌రెడ్డి తెలిపారు. బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ ఆత్మ బలిదానం చేసుకుందని విమర్శించారు. ప్రధాని మోదీ గ్యారంటీకి వారంటీ ముగిసిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ప్రధాని పదవికి మోదీ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గెలుపోటములన్నింటికీ తానే బాధ్యుడినని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. ఈ ఫలితాలు ఉగాది పచ్చడిలా స్వీకరిస్తున్నాని చెప్పారు. ఏపీలో ఏ ప్రభుత్వం ఉన్నాం సత్సంబంధాలు కొనసాగిస్తామన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. జాతీయ స్థాయిలో తెలంగాణలో వచ్చిన ఫలితాలపై అందుబాటులో ఉన్న వాళ్లతో సమీక్ష చేసుకున్నామని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ కు అనుకూల ఫలితాలు వచ్చాయన్నారు. రాహుల్ పాదయాత్ర దేశ వ్యాప్తంగా ప్రభావం చూపిందన్నారు. ఇండియా కూటమి ఏర్పాటు చేసి దేశవ్యాప్త మద్దతు కూడగట్టామని వివరించారు. 2019లో 4 సీట్లు గెలిచిన బీజేపీ.. ఇప్పుడు 8 పార్లమెంట్ సీట్లు గెలిచిందని రేవంత్ రెడ్డి అన్నారు. దీనిలో బీజేపీని గెలిపించడం కోసం బీఆర్ఎస్ ఆత్మ బలిదానం చేసుకుందని.. బీజేపీ గెలిచిన 8 స్థానాల్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయిందన్నారు. దీని కోసం బీఆర్ఎస్ పూర్తి స్థాయిలో పని చేసిందన్నారు. 2001 నుండి ఇప్పటి వరకు సిద్దిపేట మెజారిటీ తగ్గలేదు.. కానీ ఈ ఎన్నికల్లో హరీష్ రావు ఆ ఓట్లను బీజేపీకి ట్రాన్స్‌ఫర్ చేశారన్నారు. కేవలం 2 వేల ఓట్లు మాత్రమే అక్కడ మెజారిటీ వచ్చిందని.. సిద్దిపేటలో వచ్చిన మైనస్ వల్లనే మెదక్ సీటు ఓడిపోయామని రేవంత్ రెడ్డి తెలిపారు.

డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు..

డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సచివాలయం లోపల, అన్ని కార్యాలయాలలో ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. అదేరోజు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ జరుగుతుందని.. ఉత్సవాలకు సోనియాగాంధీని పిలవాలనుకుంటున్నామని చెప్పారు. సచివాలయంలో విగ్రహం ఏర్పాటు చేస్తామని.. ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు.

# గెలుపు ఓటములపై నోటా ప్రభావం.. మెజారిటీ కన్నా నోటాకు పడ్డ ఓట్లే ఎక్కువ

మొదటి పేజి తరువాయి

'నన్ ఆఫ్ ది ఎబౌవ్' అంటూ ఓటర్లు నొక్కిన మీటతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటమి పాలయ్యారు. నోటాకు పడ్డ ఓట్లు కాస్త అటూఇటుగా తమకు పడి ఉంటే విజయం తమనే వరించేదని వాపోతున్నారు. గెలిచిన అభ్యర్థికి దక్కిన మెజారిటీ కంటే నోటాకు పోలైన ఓట్ల సంఖ్య అనేక రెట్లు ఎక్కువగా ఉండడం గమనార్హం. చివరి రౌండ్ వరకూ ఉత్కంఠ నెలకొన్న పలు సీట్లలో కొద్దిలో ఓటమి పాలైన అభ్యర్థులు నోటాకు పడ్డ ఓట్లను తలుచుకుని బాధపడుతున్నారు.

మహారాష్ట్రలో.. : ముంబై నార్త్ వెస్ట్ నుంచి శివసేన (షిండే) పార్టీ టికెట్ తో పోటీ చేసిన రవీంద్ర దత్తారామ్ వైకర్ 48 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈ నియోజకవర్గంలో ఓట్ల లెక్కింపు సందర్భంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. చివరి రౌండ్ వరకూ శివసేన (యూబీటీ) అభ్యర్థి అన్మోల్ కీర్తికర్, రవీంద్ర దత్తారామ్ మధ్య విజయం దోబూచులాడింది. చివరి రౌండ్ తర్వాత రవీంద్రకు 4,52,644 ఓట్లు పోలవగా.. కీర్తికర్ కు 4,52,596 ఓట్లు పోలయ్యాయి. దీంతో 48 ఓట్ల మెజారిటీతో రవీంద్ర గెలుపొందారు. అయితే, ఇక్కడ నోటాకు పోలయిన ఓట్లు 15,161 కావడం విశేషం.

కేరళలో.. : అత్తింగళ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అడ్వొకేట్ అదూర్ ప్రకాశ్, సీపీఎం అభ్యర్థి వి.జాయ్ మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. చివరకు 684 ఓట్ల మెజారిటీతో అదూర్ ప్రకాశ్ విజయం సాధించారు. అదేసమయంలో ఇక్కడ నోటాకు ఏకంగా 9,791 మంది ఓటేశారు.

ఒడిశాలో.. : జయపురంలో భాజపా అభ్యర్థి రవీంద్ర నారాయణ్ బెహరా తన సమీప ప్రత్యర్థి బీజేడీ అభ్యర్థి శర్మిష్ఠ సేథీపై 1,587 ఓట్లతో గెలుపొందారు. బెహరాకు 5,34,239 ఓట్లు, సేథికి 5,32,652 ఓట్లు పోలవగా.. నోటాకు 6,788 ఓట్లు పడ్డాయి.

రాజస్థాన్ లో.. : జైపూర్ రూరల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ చోప్రా కేవలం 1,615 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి రాజేంద్ర సింగ్ చేతిలో ఓటమి పాలయ్యారు. చోప్రాకు 6,16,262 ఓట్లు, సింగ్ కు 6,17,877 ఓట్లు రాగా నోటాకు 7,519 ఓట్లు పోలయ్యాయి.

ఛత్తీస్‌గఢ్‌లో.. : కాంకేర్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి భోజ్‌రాజ్ నాగ్ కాంగ్రెస్ అభ్యర్థి బీరేశ్ ఠాకూర్ పై 1,884 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రాజ్ నాగ్ కు 5,97,624 ఓట్లు, ఠాకూర్ కు 5,95,740 ఓట్లు పోలవగా.. నోటాకు ఏకంగా 18,669 మంది ఓటేశారు.

# నా కుటుంబ సభ్యులే 22 మంది.. నాకొచ్చినవి నాలుగు ఓట్లు...

మొదటి పేజి తరువాయి

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఎన్నికల్లో తన దండయాత్రను కొనసాగిస్తున్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఏపీలోని విశాఖపట్టణం నుంచి బరిలోకి దిగిన ఆయనకు ఘోర పరాజయం ఎదురైంది.. అని చెప్పడం కంటే ఓటర్లు ఎవరూ ఆయనను గుర్తించ లేదని చెప్పడమే సబబేమో! ఆయనకు చాలా పోలింగ్ బూత్‌లలో ఒక్క ఓటు కూడా పోల్ కాలేదు. మురళీనగర్‌లోని 235 బూత్‌లో తనకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి, సోదరుడు, సోదరి సహా 22 మంది కుటుంబ సభ్యులు ఓటేస్తే తనకు అక్కడ వచ్చినవి నాలుగంటే నాలుగు ఓట్లేనని చెప్పారు. రాష్ట్రం ఎలా ఉందో ప్రజలు ఇప్పటికైనా అర్థం చేసుకోవాలని హితవు పలికారు. 1995లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసింది తానేనని, అప్పట్లో మోదీ ఓ సాధారణ ఎమ్మెల్యే అని గుర్తుచేశారు. ఈసారి సీసీటీవీ లింక్‌లను అభ్యర్థులకు ఇవ్వలేదని, తనకు పడాల్సిన లక్షలాది ఓట్లు పడకుండా అడ్డుకున్నారని, చివరికి తన కుటుంబ సభ్యుల ఓట్లు కూడా పడలేదని వాపోయారు. తాను లీడ్‌లో ఉన్నట్టు అధికారులే చెప్పారని, కానీ 8 బూతుల్లో తనకు ఒక్క ఓటు కూడా పడకపోవడం వెనక కుట్ర ఉందని ఆరోపించారు. ఇలా ఏకపక్షంగా ఓట్లేసుకుంటే ఎన్నికలు ఎందుకని, రీపోలింగ్ కోసం ఇప్పటికే కోర్టుకెక్కానని, 6న హియరింగ్ ఉందని పాల్ పేర్కొన్నారు.

# భారత ఎన్నికల నిర్వహణను ప్రశంసించిన అమెరికా

మొదటి పేజి తరువాయి

లోక్‌సభ ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా ముగించిన భారత ప్రభుత్వానికి, దేశ ప్రజలకు అభినందనలు తెలియజేసింది. అయితే ఎన్నికల ఫలితాలపై తాము వ్యాఖ్యలు చేయబోమని, ఎవరు గెలిచినా భారత్‌తో సత్సంబంధాలు కొనసాగిస్తామని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ తెలిపారు. మంగళవారం కొన్ని స్థానాలకు ఫలితాలు వెలువడినప్పుడు, భారతదేశంలో లోక్‌సభ ఎన్నికలపై ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ మిల్లర్ ఈ వ్యాఖ్యలు చేశారు. "భారీ ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన భారత ప్రభుత్వాన్ని, అందులో పాల్గొన్న భారత ఓటర్లను అభినందిస్తున్నాం. గెలుపోటములపై మేం స్పందించబోం. అది మా విదేశాంగ విధానం. ఎవరు గెలిచినా భారత ప్రభుత్వంతో సత్సంబంధాలను కొనసాగుతాయి. మేము మా అభిప్రాయాలను ఎల్లప్పుడూ స్పష్టంగా, బహిరంగంగా వ్యక్తపరుస్తాము. మనకు ఆందోళన కలిగించే విషయాలు ఉన్నప్పుడు మాత్రమే మేము వాటిని విదేశీ ప్రభుత్వాలతో ప్రైవేట్‌గా వ్యక్తీకరించడం జరుగుతుంది. అదే నేను చేశాను. కానీ అది ఏ విధంగానూ భారతదేశంలో లేదా మరెక్కడైనా ఎన్నికలను ప్రభావితం చేసే ప్రయత్నం కాదు" అని మాథ్యూ మిల్లర్ అన్నారు. అదే సమయంలో భారత ఎన్నికల్లో యూఎస్ సహా విదేశీ శక్తులు జోక్యం చేసుకున్నాయనే ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆయా దేశాల్లోని పరిణామాలపై తాము సందర్భానుసారంగా స్పందిస్తామని తెలిపారు. అంతమాత్రాన అది జోక్యం చేసుకోవడం కాదని మిల్లర్ చెప్పారు. అమెరికా, భారత్‌ల మధ్య సన్నిహిత భాగస్వామ్యం కొనసాగుతుందని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా, భారత ఎన్నికల సంఘం (సీఈసీ) తుది ఫలితాలను బుధవారం తెల్లవారుజామున ప్రకటించింది. మొత్తం 543 లోక్‌సభ స్థానాలకు గాను బీజేపీ 240, కాంగ్రెస్ 99 స్థానాల్లో విజయం సాధించాయి.

# ప్రత్యేక హోదా కోసం పట్టుబట్టండి...

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన టీడీపీ అధినేత చంద్రబాబుకు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ కు కాంగ్రెస్ పార్టీ ఏపీ చీఫ్ వైఎస్ షర్మిల శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని ఈ సందర్భంగా షర్మిల పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు కృషి చేయాలని చంద్రబాబును కోరారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. లోక్ సభ ఫలితాల తర్వాత ఎన్డీఏ కూటమిలో టీడీపీ కీలకంగా మారిన నేపథ్యంలో కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతిచ్చే విషయంలో పలు కీలక అంశాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఏపీకి ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీల అమలుకు పట్టుబట్టాలని చంద్రబాబును షర్మిల డిమాండ్ చేశారు. విభజన హామీలకు కట్టుబడతామని హామీ ఇస్తేనే కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతివ్వాలని కోరారు. పోలవరం సహా అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసేలా, రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలిచ్చేలా చూడాలన్నారు. రాజధాని నిర్మాణం జరగాలని, సంక్షేమం, అభివృద్ధి సమానంగా సాగాలని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్ కోసం ఆలోచన చేసి, ప్రత్యేక హోదా కోసం ఎన్డీఏ కూటమి సమావేశంలో పట్టుబట్టాలని కోరారు. కాగా, ప్రజల పక్షాన కాంగ్రెస్ చేపట్టిన పోరాటాన్ని, జనం గొంతుకగా పార్టీ తీసుకున్న స్టాండ్ ను ఇకపైనా కొనసాగిస్తామని ఏపీసీసీ చీఫ్ షర్మిల ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు.

# ప్రధానమంత్రి పదవికి నరేంద్ర మోదీ రాజీనామా.. వెంటనే ఆమోదించిన రాష్ట్రపతి..!

మొదటి పేజి తరువాయి



అలాగే, 17 వ లోక్‌సభను రద్దు చేయాలని రాష్ట్రపతి ముర్ముకు సిఫారసు చేశారు మోదీ. రాష్ట్రపతి దీనిని అంగీకరించి, తాత్కాలిక ప్రధానమంత్రిగా కొనసాగాలని కోరారు. ప్రధాని మోదీ, రాష్ట్రపతి ముర్ము మధ్య భేటీకి సంబంధించిన దృశ్యాలు వెలువడ్డాయి. ఢిల్లీలో ఎన్డీఏ సమావేశానికి ముందు ప్రధాని మోదీ తన రాజీనామాను అధ్యక్షుడు ముర్ముకు సమర్పించారు. ప్రధాని పదవికి రాజీనామా చేసిన మోదీ, ఈ సాయంత్రం జరిగే ఎన్డీఏ కూటమి సమావేశంలో మరోసారి ఆయన్ను పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నుకుంటారు. 17 వ లోక్‌సభను రద్దు చేయాలని రాష్ట్రపతి ముర్ముకు సిఫారసు చేశారు మోదీ. జూన్ నెల 7వ తేదీన బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో బీజేపీ పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నుకుంటారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 240 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఎన్డీఏ కూటమికి 293 స్థానాలు, ఇండియా కూటమికి 263 స్థానాలు దక్కాయి. ఎన్డీఏ 272 సీట్ల మ్యాజిక్ ఫిగర్ దాటడంతో ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని రాష్ట్రపతిని కూటమి నేతలు కోరబోతున్నారు. జూన్ నెల 8వ తేదీన మరోసారి మోదీ దేశ ప్రధానిగా ప్రమాణం చేస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. నిజానికి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి 294 సీట్లతో మెజారిటీ వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. బీజేపీకి సొంతంగా మెజారిటీ రాలేదు. దీంతో ఎన్డీయే మిత్రపక్షాలు తప్పుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అలాంటి పరిస్థితి వస్తే మళ్లీ ఎన్డీయే అధికారంలోకి రావడం కష్టమే. బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నితీష్ కుమార్, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు గురించే ఎక్కువగా చర్చ జరుగుతోంది. అయితే ఇరువురు నేతలు మాత్రం ఇప్పటికే ఎన్డీయేతోనే ఉంటామనే సంకేతాలు ఇచ్చారు. బుధవారం ఢిల్లీలో ఎన్డీయే సమావేశం జరగనుంది. ఇందులో పాల్గొనేందుకు దాని మిత్రపక్షాల ప్రముఖ నేతలు ఢిల్లీ చేరుకుంటున్నారు. నితీష్ కుమార్ కూడా ఢిల్లీ చేరుకున్నారు. చంద్రబాబు నాయుడు ఢిల్లీకి బయలుదేరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఏర్పాటు, తదుపరి వ్యూహంపై చర్చించనున్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని బీజేపీ పూర్తిగా ధీమాగా ఉంది. ఈ కారణంగానే జూన్ 7న పార్లమెంట్ హౌస్‌లో ఎన్డీయే ఎంపీలందరితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాని మోదీ అధ్యక్షతన ఈరోజు కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఉదయం 11.30 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశంలో ఎన్నికల ఫలితాలను సమీక్షించడంతో పాటు ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలపై చర్చించారు. ప్రస్తుత లోక్‌సభను రద్దు చేయాలని కేబినెట్ సిఫార్సు చేసింది. దీనిపై లోతుగా చర్చించిన తర్వాతే ప్రధాని మోదీ రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్నారు.

# నాణ్యతమైన విత్తనాలు విక్రయించాలి

## విత్తనాల,పురుగు మందులు దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి





టేకులపల్లి (గౌతమ్ న్యూస్ ): రైతులకు నాణ్యవంతమైన విత్తనాలు విక్రయించాలని ఫెర్టిలైజర్స్ దుకాణదారులకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వేల్పుల బాబురావు సూచించారు. మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్స్ దుకాణాల్లో విత్తన నిల్వలను, బిల్లు పుస్తకాలను, రైతు వారి రిజిస్టర్లను,ఎరువుల వివరాలను బుధవారం వ్యవసాయ శాఖ అధికారి వేల్పుల బాబురావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అవసరాలకు అనుగుణంగా విత్తనాలను, అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు ఒరిజినల్ రసీదును ఇవ్వాల్సిందిగా దుకాణదారులకు తెలిపారు. వాన కాలం సంబంధించిన విత్తనాలను అందుబాటులో ఉంచాము అని తెలిపారు. అలాగే ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి యందు రైతులకు జీలుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఎడిఎ జి. లాల్ చంద్, ఎఓ. అన్నపూర్ణ, ఎఈ ఓ పి. రమేష్, ఎం. ప్రవీణ్, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోయగూడెం ఉపరితల గని నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహణ



టేకులపల్లి (గౌతమ్ న్యూస్ ): ఇల్లందు ఏరియా లోని కోయగూడెం ఉపరితల గని నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గని మేనేజర్ రాజు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా సింగరేణీయులకు,వారి కుటుంబ సభ్యులకు ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రతి ఏటా జూన్ 5న జరుపుకుంటామని ఈ కార్యక్రమం మన భూమిని రక్షించడానికి మరియు సంరక్షించవలసిన తక్షణ అవసరాన్ని గుర్తుచేస్తుంది. ప్రతి సంవత్సరంఒక విభిన్న థీమ్ తో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఇది పర్యావరణ సమస్యలను ప్రతిబింబిస్తూ ఏకీకృత ప్రపంచ ప్రతిస్పందనను ప్రోత్సహిస్తుంది. ఈ సంవత్సరం థీమ్ నేల పునరుద్ధరణఎడారీకరణను మరియు కరువును తట్టుకునే శక్తి నేడు మనం ఎదుర్కొంటున్న పర్యావరణ సవాళ్లు విస్తారమైనవి మరియు బహుముఖమైనవి. వాతావరణ మార్పుఅటవీ నిర్మూలనకాలుష్యం మరియు జీవవైవిధ్య నష్టం వంటివి మన భూమాత యొక్క ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించే విధానాలను రూపొందించడంలో మరియు అమలు చేయడంలో ప్రభుత్వాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ అధికారి ఉండం బ్రహ్మం, అధికారులు రవికుమార్, కృష్ణ, యూనియన్ నాయకులు, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొనారు.

# ఇల్లందు నియోజవర్గం ప్రజలకు అభినందనలు తెలియజేసిన గుగులోత్ రామ్ చందర్...




టేకులపల్లి (గౌతమ్ న్యూస్ ): మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను ఘన విజయాన్ని అందించిన ఇల్లందు నియోజవర్గం టేకులపల్లి మండల ప్రజలకు గెలుపు కోసం కృషి చేసిన మిత్రపక్షల నాయకులకు కార్యకర్తలకు సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు గుగులోత్ రామ్ చందర్ అభినందనలు తెలియజేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థికి సిపిఐ మద్దతుతో పోటీ చేసిన బలరాం నాయక్ కు భారీ మెజార్టీతో గెలుపు ఊహించినదే అయినప్పటికీ కేంద్రంలో అధికారం దక్కకపోవడం బాధాకరమన్నారు దేశంలో ప్రజాస్వామ్యానికి. ప్రభుత్వ రంగ సంస్థలకు మరింత పెను ముప్పు వాటిల్లే పరిస్థితులు ఏర్పడబోతాయని. నూతనంగా గెలుపొందిన ఎంపీ ఇల్లందు నియోజకవర్గాన్ని. టేకులపల్లి మండలాన్ని అభివృద్ధిపై దృష్టి సరించాలని చట్టసభలో ప్రజల గొంతుక వినిపించాలని రామ్ చందర్ కోరారు.

# గుత్తి కోయ ప్రాంతాలలోని పిల్లలకు ఆరోగ్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## సోలార్ ప్యానల్స్ తో వ్యవసాయ రైతులకు ఉపాధి టాటా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ సభ్యులతో సమావేశం.



ఏటూరునాగారం (ములుగు)(గౌతమ్ న్యూస్ ): ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: గుత్తి కోయ ప్రాంతాలలోని పిల్లలకు ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో టాటా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ సభ్యులతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డితో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. గుత్తి కోయ ప్రాంతాలలో రక్తహీనత, పౌష్టిక ఆహారా లోపంతో బాధపడే చిన్నారులకు పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఆరోగ్య పరీక్షలు, సేవలు అందించే కార్యక్రమాలు చేపట్టే విధంగా చూడాలని టాటా ట్రస్ట్ సభ్యులలో జిల్లా కలెక్టర్ ఈ సమావేశం లో చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం చేసే



రైతులు పంట పొలాలలో సోలార్ ప్యానల్స్ వినియోగించడం ద్వారా ఉపాధి పొందే అవకాశం ఉంటుందని, ఆసక్తి కలిగిన రైతులకు సోలార్ ప్యానల్స్ ద్వారా ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో, వాటి ద్వారా వచ్చే ఆదాయ మార్గాలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనిన, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, మైనారిటీ సంక్షేమ అధికారి ప్రేమలత , టాటా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ రీజనల్ మేనేజర్ భగీరథ గోప్, ఏరియా మేనేజర్ వెంకట్రావు మంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పుంజుకున్న బిజెపి!!

## కాంగ్రెస్ కు ఎదురు దెబ్బ!!

## వనపర్తి లో కాంగ్రెస్ కు తగ్గిన మెజారిటీ



నాగర్ కర్నూల్, వనపర్తి (గౌతమ్ న్యూస్ ): తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల ఫలితాలలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది, ఈ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ పుంజుకున్నదని చెప్పడంలో ఆశ్చర్యం లేదు, దేశవ్యాప్తంగా మూడోసారి ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గు చూపారు, జూన్ 4న జరిగిన పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ లో ప్రతి రౌండ్ లో కూడా భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీతో పోటా పోటీగా ఢీకొన్నది, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 87 ,42,263 ఓట్లు సాధించి 40,10 శాతం ఓట్ షేరింగ్ సాధించింది, అదేవిధంగా బీజేపీ పార్టీ76,47,424 ఓట్లు సాధించి 35 18 శాతం ఓటు షేరింగ్ సారించి రెండో స్థానంలో నిలబడింది, సాధించింది,గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ స్వల్ప మెజార్టీతోన రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది, అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ మధ్య నువ్వా నేనా అనే రీతిలో పోటీపడ్డప్పటికీ పార్లమెంటు ఎన్నికల విషయానికొస్తే దేశ భవిష్యత్తు కోసం ఈ భారతదేశం సుభిక్షంగా సురక్షితంగా ఉండాలంటే కేవలం నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రావాలని ఈ దేశ ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపారు, ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని స్పష్టంగా కనిపిస్తుంది, టిఆర్ఎస్ పార్టీ ఓట్లు మొత్తం కూడా బిజెపి వైపు మొగ్గు చూపారు, తెలంగాణలో మొత్తం 17 స్థానాలకు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 8 స్థానాలను కైవాసం చేసుకుని అధికార కాంగ్రెస్ పార్టీకి దీటుగా సమానంగా సీట్లు పొంది చరిత్ర సృష్టించింది, ఒక రకంగా చెప్పాలంటే పార్లమెంటు ఎన్నికల్లో 10 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ పూర్తిగా కనుమరుగైందని చెప్పవచ్చు ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాలకు జరిగిన ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ దిశగా ఆ పార్టీ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ మల్లు రవి 39వేల పై చిలుక మెజార్టీ సాధించి గెలుపొందడం విశేషం రెండవ స్థానంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పోతుగంటి భరత్ ఉన్నారు, అదేవిధంగా మహబూబ్నగర్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి బిజెపి పార్టీ అభ్యర్థి డీకే అరుణ 4 వేల ఓట్ల పై చిలుకుతో తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచందర్ రెడ్డి పైన స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థానికునిగా రేవంత్ రెడ్డికి ఆయన సొంత జిల్లాలో ఎదురు దెబ్బ తగిలింది, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు పూర్తి కాకముందే ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకత చూపించారు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం లో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మెజార్టీ కట్టబెట్టారు 39వేల పైచిలుకు ఓట్లను కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజార్టీ కట్టబెట్టారు, వనపర్తి నియోజకవర్గానికి వస్తే రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా మాజీ మంత్రిగా నాలుగు సార్లు శాసనసభ్యులు పనిచేసిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ప్రస్తుతం వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం నిర్విరామంగా ప్రచారాన్ని నిర్వహించారు, ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే మెగా రెడ్డి 50 వేల మెజార్టీ సాధించి తీరుతానని చెప్పినప్పటికీ కేవలం 4,227 ఓట్ల మెజార్టీ మాత్రమే కాంగ్రెస్ పార్టీకి వచ్చింది, అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో 25వేల పైసలు మెజార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వచ్చినప్పటికీ పార్లమెంట్ ఎన్నికల విషయానికొస్తే భారీగా మెజార్టీ తగ్గిపోయింది, కుమ్ములాటలు అధిపతి పోరు వర్గ పోరు మధ్యన కాంగ్రెస్ పార్టీ సతమతమవుతుందని చెప్పవచ్చు, మొత్తం మీద పార్లమెంటు ఎన్నికల ఫలితాలు అందరినీ ఆశ్చర్యం కలిగించాయి, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో జాతీయ పార్టీ అయిన బిజెపి పార్టీతో పాటు రెండో స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు, జాతీయ పార్టీల వైపు ప్రజలు మొగ్గు చూపారు, అల్లంపూర్ నియోజకవర్గం లో కూడా కాంగ్రెస్ పార్టీకి అతి స్వల్ప మెజార్టీ వచ్చింది కేవలం 4737 ఓట్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ వచ్చింది నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో కూడా అతి ఘోరంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కేవలం 2565 కోట్లు మెజార్టీ మాత్రమే వచ్చింది, నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లో అత్యంత తక్కువ మెజార్టీ నాగర్ కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గం లో వచ్చింది, ఈ పార్లమెంట్ ఎన్నికలు తెలంగాణలో కాంగ్రెస్ బిజెపి పార్టీ సరాసరి సీట్లు సాధించినప్పటికీ టిఆర్ఎస్ పార్టీ మాత్రం మూడో స్థానానికి మాత్రమే పరిమితమైంది, రాబోయే రోజుల్లో కేంద్ర మంత్రిగా మహబూబ్నగర్ జిల్లా నుంచి బిజెపి పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన డీకే అరుణ కేంద్ర మంత్రిగా బాధ్యతలు తీసుకొని ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టి పాలమూరు జిల్లాలో భారతీయ జనతా పార్టీని పూర్తిస్థాయిలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల వరకు బలోపేతం చేయడం ఖాయమని వచ్చేది భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ప్రజలు విశ్వాసంతో ఉన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత జిల్లాలో రెండు స్థానాలకు జరిగిన ఎన్నికల్లో కేవలం ఒక్క నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి మాత్రమే ఆ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి గెలిచారు, ఒక రకంగా చెప్పాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తెలంగాణలో బిజెపితో ఎదురు ఈత తప్పదని చెప్పవచ్చు ప్రజల్లో విశ్వాసం నమ్మకం కోల్పోతే ఏ పార్టీ అయినా కూడా ఐదు సంవత్సరాల తర్వాత ప్రజా విశ్వాసం కోల్పోవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో మరింత ఉంచుకునే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అంటున్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికలు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ఆ పార్టీ మనుగడ సాధించడం సాధ్యం కాదని పలువురు అంటున్నారు, కొన్ని లక్షల కోట్ల విలువ గల హామీలను ఇవ్వడం జరిగిందని వాటిని ఆ పార్టీ రాబోయే రెండు



నెలల లోపు అమలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రెండు లక్షల రూపాయల రుణమాఫీ తో పాటు ఎకరాకు 15 వేల రూపాయల రైతు భరోసానిధులు, ఆరు గ్యారెంటీ పథకాల ద్వారా మహిళలకు నెలకు 2500 రూపాయల తో పాటు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇందిరమ్మ గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయల నిధులు, కౌలు రైతులకు ఎకరాకు 15,000 రూపాయలు ఈ విధంగా అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ అమలు చెయ్యకపోతే ఆ పార్టీ ప్రజల్లో విశ్వాసాన్ని నమ్మకాన్ని కోల్పోతుందని పలువురు అంటున్నారు, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకపోవడం కూడా ఈ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి పెద్ద కోలుకోని దెబ్బ గా భావించవచ్చు,

# చిన్నారులను ప్రాణాంతక వ్యాధుల నుండి కాపాడుదాం

## అర్హులైన చిన్నారులకు నూటికి నూరు శాతం టీకాలు ఇప్పిదం.

## డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య



ఏటూరునాగారం (రాయినిగూడెం)(గౌతమ్ న్యూస్ ): ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: ప్రతి బుధవారం చిన్న పిల్లలకు టీకాలు ఇచ్చే కార్యక్రమం నిర్వహించే రోజు. దీంట్లో భాగంగా ఈరోజుడిఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ,జంగాలపల్లి, కొత్తూరు, సర్వాపూర్ సబ్ సెంటర్ లతోపాటు రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనకి చేశారు. మూడు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలలో దాదాపుగా 15 మంది పిల్లలకు టీకాలు ఇవ్వడం తనిఖీ చేశారు. దీనితోపాటు ప్రతి ఆశలకు, ఏఎన్ఎం లకు ముందుగా ప్రతి గర్భిణీ స్త్రీని నమోదు చేసి డెలివరీ అయ్యి నెలన్నర రోజులు వరకు తల్లి పిల్లలను చూసుకోవలసిన బాధ్యత మన ఆరోగ్య శాఖ సిబ్బందికి ఉందని తెలిపారు. అలాగే మున్ముందు వర్షాకాలం ప్రారంభం అవబోతున్నందున కాలానుగుణంగా వచ్చే వ్యాధులు ప్రబలకుండా ఉండడానికి తీసుకోవలసిన జాగ్రత్తల పై ఆశలకు ఏఎన్ఎం లకు తగు సూచనలు చేయడం జరిగింది. మార్గమధ్యములో బావి తీస్తున్న కూలీలు కనపడగా



అది ఒంటిగంట సమయంలో ఆగి ఎండ తీవ్రత దానివల్ల వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించడమే కాకుండా వారికి ఓఆర్ఎస్ పాకెట్లు అందించి ఒక లీటర్ నీళ్లలో ఒక పాకెట్ కలిపి తాగాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రవణ్ కుమార్, స్టాఫ్ నర్స్ మున్ని, ఏఎన్ఎం లు అల్లం సులోచన, అల్లం సుజాత లు మరియు ఆశలు పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి కి భద్రత ఏర్పాట్లు

## జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి.

## ఎన్నికల పిటిషన్ గడువు ముగిసే వరకు భద్రత నడుమ ఎన్నికల సామాగ్రి.






ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్ ): ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: ఎన్నికల సామాగ్రికి పటిష్ట భద్రత కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం రాత్రి జిల్లా పరిధిలో గల ములుగు అసెంబ్లి నియోజకవర్గం చెందిన మహబూబాబాద్ నుండి కౌంటింగ్ ముగిసిన అనంతరం తిరిగి వచ్చిన ఈవీఎంలు, వివి ప్యాట్ లతో పాటు ఎన్నికల సంబంధ పేపర్ లు (సామాగ్రి)ని కలెక్టర్ పరిశీలించి, కలెక్టరేట్ లోని ఈ వి ఎం గోడౌన్ లో భద్రత పరచి, సీల్ వేసి భద్రత కల్పించడం జరిగిందని ఈ సందర్భం గా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల మెటీరియల్ ను 45 రోజుల పాటు ఎన్నికల పిటిషన్ గడువు ముగిసే వరకు పటిష్ట భద్రతలో, నిత్యం పర్యవేక్షణలో ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, సంబంధిత ఎన్నికల




అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కల రాజశేఖర్ ను సన్మానించిన

## ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల క్రాంతి ,జిల్లా అధ్యక్షుడు బరిగెల భూపేష్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్ ): కొత్తగూడెం : ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు సిహెచ్ భద్ర ఆదేశాల మేరకు ఈరోజు కొత్తగూడెం జిల్లా కేంద్రమైన సింగరేణి కార్మిక ప్రాంతమైన రామవరం పట్టణం అర్బన్ పార్క్ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకుడు మొక్కల రాజశేఖర్ ను ఘనంగా సన్మానించి అనంతరం మొక్కలు నాటిన ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల క్రాంతి నాయుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బరిగెల భూపేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి 1974 జూన్ 5 వ తేదీన ఆమోదించి ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నారని. ప్రపంచ పర్యావరణ చట్టం 1986లో భారత ప్రభుత్వ ఆమోదించి అన్ని రాష్ట్రాలకు ప్రపంచ పర్యావరణ విషయంలో జాగ్రత్తలు నేర్పడంతో పాటు 2024 సంవత్సరాన్ని మన భూమి మన భవిష్యత్తు అనే ఇతివృత్తం గా ఎంచుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ జిల్లా ఉపాధ్యక్షుడు సామర్ల సమ్మయ్య, మణుగూరు టౌన్ అధ్యక్షులు సైదాబాబు, భద్రాచలం టౌన్ అధ్యక్షులు పి ధర్మారావు, జిల్లా నాయకులు ఇండిగపల్లి శంకర్, చెరిపెల్లి కోటేశ్వరరావు, మద్దికుంట గణేష్, గండి అన్నవరం, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ను మర్యాదపూర్వకంగా కలిసిన

## జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ,యువజన మరియు క్రీడల శాఖ అధికారి కే .సంజీవరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్ ): కొత్తగూడెం కలెక్టరేట్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశాల ప్రకారం కే .సంజీవరావు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మరియు జిల్లా యువజన క్రీడల అధికారిగా ఈరోజు జూన్ 5 2024న అదనపు బాధ్యతలు చేపట్టడం జరిగిందని తెలిపిన డి వై ఎస్ ఓ, కే. సంజీవరావు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ సూపర్డెంట్ ఉదయ్ కుమార్, లక్ష్మణ్ , తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క పౌరుడు విధిలో మొక్కలు నాటలి మున్సిపల్ కమిషనర్ టీ మోహన్

మెట్టుపల్లి(గౌతమ్ న్యూస్ ): బుధవారం రోజున ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మెట్పల్లి మున్సిపల్ లో మున్సిపల్ స్టాఫ్ తో కలిసి మొక్కలు నాటారు ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న భావితరాలకు మనం ఇచ్చే మంచి బహుమతి చెట్లను పెంచడమేనని అన్నారు ప్రతి ఒక్క పౌరుడు పర్యావరణాన్ని కాపాడాలని చెట్లు మనకు ఆక్సిజన్ ఇస్తాయని నీడనిస్తాయని తెలిపినారు అందుకోసం ప్రతిపౌరుడు తమ యొక్క పుట్టినరోజు కానీ మరి ఇతరత్రా సందర్భాల్లో మొక్కలను వారి గుర్తుగా నాటలన్నారు



ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి ఏఈ అరుణ్ కుమార్ ఆర్వో ఉమాదేవి ఆర్ఐ అక్షయ్ టి ఓ నరేష్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ జూనియర్ అసిస్టెంట్లు సంధ్య ప్రసాద్ మధులత సంతోష్ విజయ్ వెంకటేష్ సోమిరెడ్డి శివ గంగరాణి పల్లవి శ్రీకాంత్ అనిల్ నరేష్ తదితరులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక

గురువారం - 06 - జూన్ - 2024

# ప్రకృతి హరిత దీక్ష అధ్యక్షుడు మొక్కల రాజశేఖర్ ను అభినందించిన

## సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్ జిఎం దామోదర్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్** ): కొత్తగూడెం : ప్రపంచ పర్యావరణ దినోత్సవము సందర్భంగా మొక్కల రాజశేఖర్ ను అభినందించిన సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్ జిఎం దామోదర్ సింగరేణి కార్పోరేట్ కొత్తగూడెం సెంట్రల్ వర్క్ షాప్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ప్రతి ఒక్కరు కూడా మొక్కలు నాటి వాటిని పోషించి పర్యావరణాన్ని కాపాడాలని జిఎం దామోదర్ అందర్నీ కోరారు, ప్లాస్టిక్ బొకేలు బదులు పచ్చని మొక్కలు ఇచ్చే వినూత్న సాంప్రదాయానికి 2016 వ సంవత్సరంలో శ్రీకారం చుట్టిన సింగరేణి ఉద్యోగి ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకుడు కొట్టూరు.నుర్వి రాజశేఖర్ ను ఘనంగా సన్మానించి అభినందించారు, అందరూ మొక్కలు నాటాలని మొక్కల రాజశేఖర్ వీపున మొక్కని కట్టుకొని వినూత్న ప్రచారం చేసినందుకు ప్రతి ఒక్కరు కూడా మొక్కలు నాటాలని అన్నారు, ఈ సందర్భంగా మొక్కల రాజశేఖర్ పిచ్చుక గూడు ధాన్యం వరీ కంకి కుంచె ను విప్ప మొక్కను అందజేశారు, మరియు ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న సింగరేణి ఉద్యోగి పరమేష్ యాదవ్ కి ఒక విప్ప మొక్క బహుమతిగా అందజేసి శు భాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గౌరవ ఇంజనీర్లు భాస్కర్ రెడ్డి, నారాయణ, వెంకట్ రాజు, యూనియన్ నాయకులు పరమేష్ యాదవ్, నాగయ్య, శ్రీనివాసరెడ్డి, సింగరేణి ఉద్యోగులు డిఎల్ఆర్ కార్మికులు అప్రెంటీసులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో పద్మావతి గని మైన్ లో మాన్ రైటింగ్ సిస్టంను జీకే ఓసి లోని ఎక్కువ పార్కును ప్రారంభించిన

## సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్** ): కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ నందు మ్యాన్ రైడింగ్ సిస్టం మరియు జీకే ఓసిలోని ఎకో పార్క్ లను ప్రారంభించిన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గారు" తేదీ.05.06.2024 (బుధవారం)న సాయంత్రం 03.30 గంటలకు కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ నందు మ్యాన్ రైడింగ్ సిస్టం మరియు 05.00 గంటలకు జికేఓసి లోని ఎకో పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం జీకే ఓసి లోని వెస్ట్ (పడమర)డంప్ ఏరియా నందు మొక్కలను నాటు కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా గౌరవనీయులు ఎన్.బలరాం, ఐఆర్ఎస్, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పాల్గొని



ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థను నష్టాలలోనికి వెళ్ళినప్పుడు మన సింగరేణి కార్మికులు నష్టాలనుండి రావడానికి ఎంతగానో కృషి చేశారని అదే స్ఫూర్తితో ఈ ఆర్థిక సంవత్సరంకు నిర్దేశించిన 70 లక్షల మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని రక్షణతో సాధించాలని అలాగే మన సంస్థ నందు అధికారులు ఉద్యోగులు అంటూ తేడా లేకుండా అందరూ స్నేహపూరితగా అందరూ మనకు ఈ ఆర్థిక సంవత్సరంనకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని తెలియజేశారు. గతంలో పద్మావతి ఖని నందు మ్యాన్ రైడింగ్ సిస్టం అందుబాటులో లేక ఉద్యోగులు ఇబ్బందులకు పడుతున్నారని అందుకోసం దాదాపు 9 కోట్ల వ్యయంతో మ్యాన్ రైడింగ్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా పద్మావతి ఖని మైన్ కు నిర్దేశించినా ఉత్పత్తి లక్ష్యాన్ని రక్షణతో సాధించాలన్నారు. అనంతరం జీకే ఓసి నందు గల ఎకో పార్కును ప్రారంభించడం జరిగింది అనంతరం బట్టర్ ఫ్లై పార్క్ హనీ బీ, బర్డ్స్ వ్యూ, బుద్ధ ఫౌంటెన్ లను ప్రారంభించడం జరిగింది అనంతరం హరితహారం లో భాగంగా మొక్కలను నాటడం జరిగింది. సింగరేణి సంస్థ హరితహారం కార్యక్రమం ద్వారా అనేక మొక్కలను నాటడం జరుగుతుందని తద్వారా వాతావరణ కాలుష్యాని వాతావరణం సమతుల్యానికి తోడ్పాటు కలుగుతుందని తెలియజేశారు. ప్రతి ఉద్యోగి తమ వ్యక్తిగత కర్తవ్యం గా తప్పక మొక్కలను నాటాలని, నాటిన మొక్కలకు కావాల్సిన పరిరక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ముందు తరాలు ఈ కాలుష్యం మరియు భూతాపం నుండి ఉపశమనం పొందాలంటే పర్యావరణాన్ని రక్షించాలని తెలియజేశారు. చుక్క - చుక్క కలిస్తే నే సముద్రం ఔతుందని ప్రతిఒక్కరు తమ భాద్యత గా భావించి పర్యావరణాన్ని పరిరక్షించినప్పుడే మన భావి తరాల వారు క్షేమంగా ఉండగలరని దానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గారితో పాటు డైరెక్టర్ (ఈ - ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్) అండ్ (పా) ఎన్.వి.కే శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, జిఎం (సీపీపీ) ఏ. రవికుమార్, జిఎం (ఎన్విరాన్మెంట్) జెవిఎల్. గణపతి, జిఎం (సివిల్) టి.సూర్యనారాయణ, జిఎం (యూజీ మైన్స్) రఘురాం రెడ్డి, పర్సనల్ మేనేజర్ బి. శివకేశవరావు, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా ఎం.వి.నరసింహారావు, అధికారులు సిహెచ్.రామకృష్ణ, కే.హనాసమలత, బి రవీందర్, ఎం.రమేష్, పాలడుగు శ్రీనివాస్, మురళి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ కొత్తగూడెం ఏరియా వీ.మల్లికార్జున్ రావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా ఎండి రజాక్, ఇతర అధికారులు ఉద్యోగులు యూనియన్ ప్రతినిధులు మరియు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షులు గా మద్ది వెంకట్ రెడ్డి

## కార్యదర్శి గా సంద వీరన్న ఎంపిక




మహబూబాబాద్ బ్యూరో(**గౌతమ్ న్యూస్** ): తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ,కె జగదీశ్వర్ యాదవ్ వారి ఆదేశానుసారం జూన్ 05 న మహబూబాబాద్ మండలం మాదాపురం గ్రామంలో మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన జిల్లా కమిటీ ఎన్నికలు , మద్ది వెంకటరెడ్డి అధ్యక్షతన మాదాపురం గ్రామంలో జరిగింది. ఈ ఎన్నికల కు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నుండి పరిశీలకులుగా (అబ్జర్వర్) కె క్రిస్టోఫర్ బాబు, ఒలింపిక్ అసోసియేషన్ నుండి టి. శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి, ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అడ్వకేట్ కందుల దర్గయ్య పాల్గొని వారు మాట్లాడుతూ... క్రీడల నిర్వహణకు కమిటీలోకి వచ్చేవారు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తూ.. క్రీడలకు సహకరించే విధంగా ముందుకు వచ్చినా కమిటీకి ధన్యవాదాలు తెలిపినారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి రాష్ట్ర మరియు జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిదాలని, కబడ్డీ కోచింగ్ క్యాంపులు నిర్వహించాలని,కోరారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన జిల్లా కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కమిటీ కి ఛైర్మన్ గా డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఎమ్మెల్యే ముఖ్య సలహాదారులుగా వల్లూరి కృష్ణారెడ్డి. మరియు ఇస్లావత్ లచ్చిరాం నాయక్. అధ్యక్షులు గా మద్ది వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సంధ వీరన్న. ఉపాధ్యక్షులు గా గంధసిరి శ్రీనివాస్,గుంటక కుమారస్వామి, తోట యాకంభ్రం,బాదే శ్రీను. సహాయ కార్యదర్శిలుగా చాంప్లా నాయక్, గుమ్మల సురేందర్, బీసు యాకన్న, రసమల్ల అనిల్. ట్రెజరర్ ఈసం స్వామి. ఈసి మెంబెర్స్ గా గుగులోత్ శ్రీనివాస్, ఏండి ఇమామ్, బొడ్డు రాములు, నూకల అన్వేష్, మడత పెల్లి శ్రీను, పెసర అఖిల్, పీరాల చరణ్, గౌని యాదగిరి,కొడవండ్ల యాదగిరి వీరిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని మండలాల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష , కార్యదర్శులు పాల్గొన్నారు అదే విధముగా అన్ని గ్రామాల నుండి క్రీడాకారులు క్రీడా పోషకులు హాజరు అయ్యారు.

# ఆ.. అనాధ కు అన్నీ తామై..!!

మానవత్వం చాటుకున్న మానుకోట పోలీసులు..

మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ఆదేశాలతో..

శశిరేఖ దశదినకర్మకు పోలీసులచే సహపంక్తి బోజనం ఏర్పాటు..

దిక్కులేని బిడ్డకు.., పెద్దదిక్కుగా నిలిచిన ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్, సార్ చల్లంగా ఉండాలని దీవించిన జనం...!!

మాయమయ్యి పోతున్నడమ్మా.. మనిషన్నవాడు..!

మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు..!!

నూటికో.. కోటికో.. ఎక్కడో ఒక్కడూ.., ఏడ ఉన్నడోకాని జాడకు కనరాడు..??!!

అని ఓ..మహాకవి వెదుకులాటకు మహబూబాబాద్ జిల్లాలో సమాదానం దొరికింది..!!!





పెంచుకున్న అమ్మను కోల్పోయి నిలువనీడలేకుండా నడిరోడ్డు మీద నిలబడ్డ మానస అనే 12సంవత్సరాల బాలిక విషయంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ స్పందించిన తీరు చూసిన తర్వాత.. మానవత్వం నిండిన నిలువెత్తురూపం మహబూబాబాద్ పోలీస్ బాస్ రూపంలో మన..మధ్యే ఉన్నాడనే నమ్మకం ఏర్పడింది.. మానస విషయాన్ని వాట్సాప్ గ్రూప్ లో చూసిన జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్.. ఆరోజు వెంటనే కురవి ఎస్ఐ గోపిని బాలిక ఇంటికి పంపించారు. తినడానికి తిండిగింజలు కూడా లేవనే పరిస్థితి తెలుసుకొని.., నిమిషాలలో అ

# ముద్దు మురిపం తీరకముందే అనంత లోకాలకు....



నల్లబెల్లి(**గౌతమ్ న్యూస్** ): మండల కేంద్రానికి చెందిన బి.ఆర్.ఎస్ నాయకుడు మాజీ సర్పంచ్ కొత్త పెల్లి కోటిలింగాచారి ఏకైక కుమారుడు ప్రణయ్ (26) వరంగల్ ములుగు రోడ్డు లోని ఆజర హాస్పిటల్ లో అనస్తీషియా టెక్నీషియన్ గా పనిచేస్తూ ఫుడ్ పాయిజన్ తో మృతి చెందాడు గ్రామస్తుల కథనం ప్రకారం వారం రోజుల క్రితం ప్రణయ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో రెండు సమోసాలు తిన్నాడు కొద్దిసేపటి కి వాంతులు విరోచనాలు కావడంతో తాను పనిచేస్తున్న అజర హాస్పటల్లోనే చికిత్స కోసం చేరాడు పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాదులోని ఓ ప్రైవేటు హాస్పిటల్ కు తరలించారు ఈ క్రమంలో చికిత్స పొందుతూ మంగళవారం ప్రణయ్ మృతి చెందాడు తాను పనిచేస్తున్న దవాఖానలోనే నర్సుగా విధులు నిర్వహిస్తున్న యువతిని ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్నాడు వివాహం జరిగి కనీసం నెల రోజులైనా కాకముందే కుమారుడి మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి అందరితో కలివిడిగా ఉండే ప్రణయ్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అనుముకున్నాయి విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గ్రామానికి చేరుకొని ప్రణయ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# తాళం వేసి ఊరికి వెళ్ళిన ఇంట్లో దొంగతనం చేసిన గుర్తు తెలియని దుండగులు



కొండాపూర్(**గౌతమ్ న్యూస్** ): మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో బుధవారం అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో దొంగలు చొరబడి దొంగతనం చేశారు. కొండాపూర్ ఎస్సై హరి శంకర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారంగా గొల్లపల్లి గ్రామానికి చెందిన చాకలి చంద్రయ్య ఇంట్లో దొంగతనం జరిగిందన్నారు. ఇంట్లో వారంతా ఇంటికి తాళం వేసి మంగళవారం రోజు ఉదయం బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లారు. ఇదే అదునుగా చూసిన గుర్తు తెలియని దుండగులు బుధవారం అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో గోడ దూకి ఇంటి తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాలో దాచిన సుమారు మూడు తులాల బంగారం, వెండి, కొంత నగదును అపహరించినట్లు గుర్తించారు. వెంటనే స్పందించిన కొండాపూర్ ఎస్సై హరి శంకర్ గౌడ్ తన సిబ్బందితో శూన్యంగా పరిశీలించారు. వెంటనే క్లూస్ టీం , పోలీస్ డాగ్ స్కాట్ , నీ పిలిపించి ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో ఉన్న అన్ని సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించి త్వరలోనే దుండగులను పట్టుకుంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.



ఎవరైనా విహారయాత్రలకు, దైవదర్శనాలకు వెళ్తున్నారో పోలీస్ స్టేషన్ కి వచ్చి వారి వివరాలు తెలియజేయాలన్నారు. రాత్రి వేళల్లో గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు ఎస్సై హరి శంకర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ దర్యాప్తులో ఎస్సై హరి శంకర్ గౌడ్ తో పాటు క్లూస్ టీం సిబ్బంది చిట్టిబాబు, డాగ్ స్క్వాడ్ మొగులయ్య, హనుమంతు హెడ్ కానిస్టేబుల్ పందరి,మల్లేశం,కానిస్టేబుల్ శివశంకర్ మరియు సిబ్బంది తో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ క్లాసులు నడిపిస్తున్న స్రవంతి విద్యానికేతన్ స్కూల్ యాజమాన్యంపై చర్య తీసుకోవాలి



కొండాపూర్(**గౌతమ్ న్యూస్** ): 12వ తారీకు జూన్ పాఠశాలను ఓపెన్ చేయాలని నిబంధనలు ఉన్నా నిబంధనలు ఉల్లంఘిస్తూ స్కూల్ బస్సులో విద్యార్థులను తరలిస్తుండగా ఆధ్వర్యంలో అడ్డగించి విద్యార్థులను దింపడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ మాట్లాడుతూ. కొండాపూర్ మండలం మారేపల్లి గ్రామంలో స్రవంతి విద్యానికేత న్ స్కూల్ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యార్థులను పాఠశాల బస్సులో తరలిస్తూ పాఠశాల ఓపెనింగ్ చేస్తున్న గా అడ్డగించడం జరిగింది. పాఠశాల ఓపెన్ చెసి స్కూల్ బస్సు ద్వారా విద్యార్థులు తరలిస్తున్న శ్రీ స్రవంతి విద్యానికేతన్ యాజమాన్యం పై చర్య తీసుకోవాలన్నారు. ప్రభుత్వాన్ని బంధాలను లెక్కచేయకుండా బస్ ఫిట్నెస్ చేయించలేకుండా స్కూల్ బస్సు నడుపుతున్న యాజమాన్యంపై వెంటనే చర్య తీసుకోవాలి వాలన్నారు.ఈ కార్యక్రమంలో. బన్నీ, అర్జున్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.




# క్రీడాలతోనే మానసిక ఉల్లాసం...

## డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు...



మెట్టుపల్లి(**గౌతమ్ న్యూస్** ): క్రీడారంగంలో మానవుడి మనుగడ ఎంతో ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుందని ప్రతి ఒక్క వ్యక్తి ఏదైనా ఒక క్రీడను ఎంచుకోవాలని బుధవారం నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫోటోగ్రాఫర్ల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో మాట్లాడారు. మెట్ పల్లి మినీ స్టేడియం లో నిర్వహించిన ఫోటోగ్రాఫర్ల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లను మెట్ పల్లి డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... చిన్న పిల్లలతో సహా చదువుతున్న యువత యువకులతో పాటు ఉద్యోగ,వృత్తి రీత్యా లో ఉన్న ప్రతిఒక్కరికి క్రీడాలు ఎంతో ఉల్లాసం, అనద్దాన్ని అందిస్తుదని అన్నారు. అనంతరం టాస్ వేసి క్రికెట్ మ్యాచ్ ప్రారంభించిన డిఎస్పీ బ్యాట్ పట్టి బంతిని



ఆడారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి ఎస్ఐ చిరంజీవి మెట్పల్లి కెమెరా క్లబ్ గౌరవ అధ్యక్షుడు గుజ్జేటి శ్రీనివాస్ అధ్యక్షుడు పెరంబుజూర్ శ్రీధర్ ప్రధాన కార్యదర్శి రాజారపు గంగరాజు ఉపాధ్యక్షులు పిట్ల రాంప్రసాద్ కోశాధికారి చిలువేరి మహేష్ గౌడ్ పట్టణ ఫోటోగ్రాఫర్స్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యువజన,క్రీడల అధికారి కె.సంజీవ రావు ను అభినందించిన

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు



కే. మహిదర్, రాజేంద్రప్రసాద్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (**గౌతమ్ న్యూస్** ): భద్రాద్రి కొత్తగుడెం జిల్లా యువజన మరియు క్రీడల అధికారిగా జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫిసర్ గా వున్న కె.సంజీవ రావు ను అదనపు బాధ్యతలు గా జిల్లా కలెక్టరు నియమించిన సందర్భముగా మరియు ప్రస్తుత క్రీడల అధికారి ఎం.పరంధామ రెడ్డి సెలవు పై విదేశాలకు వెళ్ళటం వలన కె.సంజీవ రావు జిల్లా క్రీడల అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భముగా భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి కె.మహిధర్ కోశాధికారి రాసపల్లి రాజెందర్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలసి అభినందన తెలిపారు .ఈ సందర్భముగా మహిధర్ మాట్లడుతూ జిల్లా లో చాలా మంచి ప్రతిభావంతులైన క్రిడాకారులు వున్నారని ,జిల్లా లొని అసోసియేషన్ లు బాగ చురుకుగా వున్నాయని అవగాహన కల్పించారు ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి రాజెందర్ ప్రసాద్ మాట్లడుతూ జిల్లా లో 400 మీటర్ల సింత టిక్ అథ్లెటిక్ ట్రక్ అవసరాన్ని వివరించారు .ఈ సందర్భాముగా నుతన క్రీడల అధికార కె.సంజీవ రావు మాట్లడుతూ త్వరలో జిల్లా లొని అన్ని క్రీడాసంఘాల తో ఒక సమావేశము జరిపి వారి అవసరాల ను జిల్లా కలెక్టరు కు వివరిస్తానని ,క్రీడల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు .

# ఎన్ఈఈటి యూజి కోర్సులకు అర్హత సాధించిన స్క్రాప్ షాప్ దుకాణం నడుపుకుంటూ జీవించే బాబా ఖాన్ గారి కుమార్తె మహమ్మద్ ఆయిషా పయకర్ 514 మార్కులు సాధించడం

మెట్టుపల్లి(**గౌతమ్ న్యూస్** ): భారతదేశంలో మొత్తం మెడికల్ సీట్లు: ఎన్ఈఈటి యూజి కోర్సులకు అర్హత సాధించిన అభ్యర్థులు మరియు కట్ ఆఫ్ భారతదేశంలోని మొత్తం మెడికల్ సీట్లలో ప్రవేశానికి అర్హులు. ప్రస్తుతం భారతదేశంలో 695 వైద్య కళాశాలలు ఉన్నాయి. మొత్తంగా, ఈ కళాశాలలు భారతదేశంలో 1,06,333 మెడికల్ సీట్లకు ప్రవేశాన్ని అందిస్తాయి. మన మెట్పల్లి పట్టణంలో స్క్రాప్ షాప్ దుకాణం నడుపుకుంటూ జీవించే బాబా ఖాన్ గారి కుమార్తె మహమ్మద్ ఆయిషా పయకర్ 514 మార్కులు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

### ఎంపీడీవో జ్యోతిలక్ష్మి.



కొండాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** కొండాపూర్ మండలం తొగరుపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి మండల ఎంపీడీవో జ్యోతిలక్ష్మి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి తన బాధ్యతగా ఒక మొక్కను నాటి,కేక్ కట్ చేసి వారితో పర్యావరణ మరియు వాటి పరిరక్షణ గురించి వారితో చర్చించారు. ఎంపీటీవో జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలనిఆమె కోరారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. రాబోయే సమాజాన్ని కాపాడటంలో మనమంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పిల్లలకు ప్రతిరోజు మొక్కలకు నీళ్ల పోసే విధంగా అలవాటు చేయాలన్నారు. పర్యావరణాన్ని రక్షిస్తేనే ఆ పర్యావరణం మనల్ని రక్షిస్తుందన్నారు.పర్యావరణాన్ని చెడగొట్టే విధంగా చెట్లు కొట్టవద్దని కోరారు. మొక్కలు నాటకపోవడంతో ప్లాస్టిక్ వాడకం పెరిగి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.పర్యావరణానికి ప్లాస్టిక్ పెద్ద ముప్పుగా మారింది. ఇక్కడ చూసిన వాడి పడేసిన ప్లాస్టిక్ సంచిలో కనిపిస్తున్నాయి ఇంట్లో మిగిలిన పాడైపోయిన ఆహారాన్ని కవర్లలో వేసి పడేస్తున్నాడంతో వాటిని తిని పశువులు చనిపోతున్నాయని తెలిపారు. వాటికి బదులుగా చేనేత సంచులు వాడితే పర్యావరణానికి,ఆరోగ్యానికిఎంతో మంచితని ఆమె విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే కాలుష్యం పెరిగి క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరిగిపోతుందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించడం మన ఆరోగ్యానికి మంచిదని ఈ విధంగా ఆమె తెలియజేశారు.ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఒక్క మొక్క నాటిన అది పెరిగి సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వీరప్ప,టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్,ఈసీ గణేష్, పంచాయతీ కార్యదర్శి నర్సమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మారావు, గ్రామ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## పర్యావరణ దినోత్సవం రోజు సందర్భంగా మొక్కలు నాటిన

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్



మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా కోర్టులో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిఒక న్యాయవాది, న్యాయవాద గుమస్తా, కోర్టు సిబ్బంది, కానిస్టేబుల్స్, విలేకరులు ఇలా అందరితో మొక్కలు నాటించి వాటిని పోషించేలా చర్యలు తీసుకోవాలని చెప్పి పర్యావరణ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ మానవులు తమ మనుగడకోసం స్వార్థంతో ప్రకృతి ప్రసాదించిన అడవులను నరికి వ్యవసాయాన్ని చేయడం వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతినడం పర్యవసానంగా ప్రకృతి నుండి లభించే స్వచ్ఛమైన గాలి, నీరు, పండ్లు మూలికలు వంటివి భావితరాలకు అందకుండా అంతమైపోతున్నాయని అడవులను, కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని చాలామంది పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా హడావిడిగా మొక్కలు నాటి వాటిని వదిలేస్తున్నారని అయితే వాటి సంరక్షణ ముఖ్యమని నాటిన ప్రతిమొక్క భారీ వృక్షంగా ఎదిగేలా పర్యవేక్షించాలని, ప్రతి వ్యక్తి ప్రతి సంవత్సరం తన వంతు బాధ్యతగా ఒక మొక్కను నాటి వృక్షం లాగా పెంచాలని, ఉపాధ్యాయులు, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు మొక్కలు నాటడాన్ని అలవాటుగా చేయాలని, మొక్కలు పెంచడం సంరక్షించడం వంటి పనులు నేర్పించాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జిలు తిరుపతి, మౌనిక, బార్ సోసియేషన్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, మాజీ ప్రెసిడెంట్ వెంకటస్వామీ, మునిసిపల్ కమీషనర్, ప్రభుత్వ న్యాయవాది కొంపెల్లి వెంకటయ్య, అదనపు ప్రభుత్వ న్యాయవాది ఆనంద్ కుమార్, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతికుమార్, సూపరింటెండెంట్ అమరెందర్, శ్రీనివాస్, కోర్ట్ సిబ్బంది, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## గెలుపు, ఓటములు సహజం..

## నంబర్స్ గేమ్ కొనసాగుతుంది



లోక్‌సభ ఎన్నికల ఫలితాలతో కేంద్రంలో హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకుంది ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కార్. అయితే గత రెండు పర్యాయాల్లోనూ (2014, 2019) సొంతంగా మెజార్టీ సాధించిన కాషాయ పార్టీ.. ఈసారి మెజార్టీ(272) కంటే తక్కువ స్థానాలకే పరిమితమైంది. కేవలం 220 సీట్లను గెలుచుకున్న బీజేపీ.. ఎన్డీయే కూటమి మిత్రపక్షాల సాయంతో ముచ్చటగా మూడోసారి అధికారాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ క్రమంలో బుధవారం మోదీ 2.0లో చివరి కేంద్ర కేబినెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమేనని అన్నారు. అయితే నంబర్స్ గేమ్ మాత్రం కొనసాగుతుందని పేర్కొన్నారు. 'గత పదేళ్లలో ఎన్నో మంచి పనులు చేశాం. అదే మంచిని ఇక ముందు కూడా కొనసాగిస్తాం. గెలుపు, ఓటములు రాజీకీయాల్లో భాగం నంబర్స్ గేమ్ కొనసాగుతుంది' అని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర కేబినెట్‌లోని మంత్రుల పనితనాన్ని మెచ్చుకున్నారు. పదేళ్లుగా ఎంతో కష్టపడి పనిచేసినందుకు, తమ విలువైన సేవలను అందించి ప్రభుత్వానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశం అనంతరం ప్రధాని పదవికి రాజీనామా సమర్పించేందుకు రాష్ట్రపతి భవన్‌కు మోదీ బయలుదేరారు. మోదీ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. అలాగే కొత్త ప్రభుత్వం కొలువు దీరేవరకు వరకు కొనసాగవలసిందిగా మోదీ, మంత్రిమండలిని కోరినట్లు రాష్ట్రపతి భవన్ ఒక ప్రకటనలో తెలిపింది. శనివారం మూడోసారి ప్రధానిగా పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## ఏపీ అసెంబ్లీ రద్దు- గవర్నర్ నోటిఫికేషన్ జారీ..!




ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసి ఫలితాలు కూడా వెలువడ్డాయి. వైసీపీ ప్రభుత్వం స్థానంలో కొత్తగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాబోతోంది. దీంతో ఓవైపు ప్రభుత్వ ఏర్పాటు చర్యలు కొనసాగుతుండగా.. మరోవైపు ప్రస్తుతం ఉన్న అసెంబ్లీని గవర్నర్ రద్దు చేశారు. కొత్త అసెంబ్లీ ఏర్పాటుకు వీలుగా ప్రస్తుతం ఉన్న అసెంబ్లీని రద్దు చేస్తూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అధికారికంగా నోటిఫికేషన్ విడుదలైంది. ప్రతీ ఐదేళ్లకోసారి రాష్ట్రంలో అసెంబ్లీ పదవీకాలం ముగియగానే దాన్ని రద్దు చేసి కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులతో అసెంబ్లీని ఏర్పాటు చేయడం ఆనవాయితీ. దీని ప్రకారం ప్రస్తుత అసెంబ్లీని రద్దు చేశారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణస్వీకారం చేయించి కొత్త అసెంబ్లీని ఏర్పాటు చేస్తారు. దీంతో త్వరలో అసెంబ్లీ తొలి సమావేశాలు నిర్వహించబోతున్నారు. ఇందుకు వీలుగా గవర్నర్ ఆదేశాల మేరకు అసెంబ్లీ సచివాలయం చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలో గతంలో అసెంబ్లీ సమావేశాలు ఏకపక్షంగా జరిగేవి. దీనికి ప్రధాన కారణం రాష్ట్రంలో రెండు పార్టీలు మాత్రమే ప్రాతినిధ్యం కలిగి ఉన్నాయి. మూడో పార్టీ జనసేన తరపున ఓ ఎమ్మెల్యే గెలిచినా ఆయన ఆ తర్వాత అధికార వైసీపీలోకి ఫిరాయించారు. ఈసారి మాత్రం నాలుగు పార్టీల సభ్యులు అసెంబ్లీలో దర్శనమివ్వబోతున్నారు. ఇందులో అధికార టీడీపీ, జనసేన, బీజేపీతో పాటు విపక్ష వైసీపీ సభ్యులు కూడా ఉండబోతున్నారు.

# కేంద్రంలో దోబూచులాట!



హైదరాబాద్, : కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేనా? లేక కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూట మా అనేది యావత్ భారతావనిని ఉత్కంఠకు గురిచేస్తున్నది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను ఎన్డీయే గెలుచుకున్నప్పటికీ, బీజేపీకి సొంతంగా ప్రభుత్వ ఏర్పాటుకు సీట్లు రాకపోవడమే అందుకు కారణం. ఈ పరిణామాలే ఇండియా కూటమిలో ఆశలు రేపుతున్నాయి. ఎన్డీయేలోని భాగస్వామ్య పక్షాలు ఒకప్పుడు కాంగ్రెస్ కూటమిలోనివే కావడంతో వేగంగా పావులు కదుపుతున్నది. భాగస్వామ్య పక్షాలతో బుధవారం భేటీ కాను న్నట్టు కాంగ్రెస్ చీఫ్ ఖర్గే మీడియాకు తెలిపారు. చర్చల అనంతరం తమ కార్యాచరణపై స్పష్టత వస్తుందని తెలిపారు. ఈ పరిణామాలను చూస్తే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు కు ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోవడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదని అర్థమవుతున్నది.

### ఇండియా కూటమి పావులు

'మేం (ఇండియా కూటమి) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలమన్న విశ్వాసంతో ఉన్నాం' అని కాంగ్రెస్ కీలక నేత పవన్‌ఖేరా చేసిన వ్యా ఖ్యలు రాజకీయ వరాల్లో ఆసక్తి రేపుతున్నాయి. ఎన్డీయేతో ఉన్న పక్షాలు మీతో టచ్‌లో ఉన్నా యా? అని ఢిల్లీలో పవన్‌ఖేరాను మీడి యా ప్రశ్నించగా, 'తెరవెనుక జరుగుతున్న ప్రతీ విషయాన్ని బహిరంగపరచలేం' అని వ్యాఖ్యానించి అనుమానాలను మరింత బలపరిచారు. ఇండియా కూటమి ఏర్పాటులో కీలక భూమిక పోషించిన జేడీయూ నేత, బీహార్ సీఎం నితీశ్‌కుమార్ ఆ తర్వాత ఎన్డీయేలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలకు ముందు రోజు ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్ చేసిన ప్రకటన ఎన్డీయేలో ప్రకంపనలు రేపుతున్నది 'తన పార్టీని కాపాడుకునేందుకు నితీశ్‌కుమార్ ఏమైనా చేస్తారు. ఫలితాలు వెలువడిన తర్వాత ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకోవచ్చు' అని చేసిన వ్యాఖ్యలు, నితీశ్‌కుమార్ ఇండియా కూటమిలోకి తిరిగి వచ్చే అవకాశం లేకపోలేదని చెప్పకనే చెప్పాయి. నితీశ్ వెళ్తే ఆయనతోపాటు ఎన్డీయే మిత్రపక్షమైన టీడీపీ కూడా ఆ దిశగా ఆలోచించే అవకాశం లేకపోలేదని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు. బీహార్‌లో నితీశ్‌కుమార్ ప్రభుత్వానికి గతంలో కాంగ్రెస్ మద్దతు ఇచ్చింది. మరోవైపు, కేం ద్రంలో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే టీడీపీ మద్దతు తప్పనిసరి. జేడీయూ, టీడీపీ రెండూ కాంగ్రెస్‌కు పాతమిత్రులే.

### నితీశ్‌కుమార్‌కు ఉప ప్రధాని ఎర

బీహార్ సీఎం నితీశ్‌కుమార్‌ను తిరిగి ఇండి యా కూటమిలోకి తీసుకురావడానికి కాంగ్రెస్ కూటమి నేతలు పావులు కదుపుతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. నితీశ్‌కుమార్ ఇం డియా కూటమిలోకి వస్తే ఆయనకు ఉప ప్రధా ని పోస్టును ఆఫర్ చేసినట్టు ప్రచారం జరుగుతున్నది. నితీశ్‌తో ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ మంతనాలు సాగిస్తున్నారని సమాచారం. ఇం డియా కూటమిలో లేకపోయినా మమత తన మద్దతు ప్రకటించారు. నితీశ్‌కుమార్‌తోపాటు, ఏపీలో 16 సీట్లు గెలిచిన టీడీపీ అధినేత చం ద్రబాబును ఇండియా కూటమిలోకి రప్పించడానికి మమత ప్రయత్నిస్తున్నట్టు సమాచా రం. కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇప్పటికే రంగంలోకి దిగి చంద్రబాబుతో మంతనాలు సాగిస్తున్నట్టు తెలిసింది. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా రంగంలోకి దిగినట్టు సమాచారం. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ద్వారా చంద్రబాబుతో డీకే శివకుమార్ సంప్రదింపులు జరుపుతున్నారని కూడా చెప్తున్నారు.

### బాబు చేజారకుండా బీజేపీ యత్నాలు

కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటులో టీ డీపీ మద్దతు కీలకంగా మారడంతో బీజేపీ అప్రమత్తమైంది. చంద్రబాబు తమ కూటమిలోనే ఉన్నా ఆయన 'చే'జారిపోకుండా ప్రధాని మోదీ, అమిత్‌షా స్వయంగా ఫో న్‌చేసి మాట్లాడినట్టు తెలిసింది. టీడీపీ విజయానికి శుభాకాంక్షలు తెలిపే సాకుతో పనిలోపనిగా చంద్రబాబుకు ఎన్డీయే కన్వీనర్ పోస్టు ఆఫర్ చేసినట్టు కూడా టీడీపీ వర్గాల ద్వారా తెలిసింది.

# 'మల్కాజిగిరి' కొంపముంచింది..!

### కాంగ్రెస్లో సమన్వయ లోపం- బీఆర్ఎస్ నుంచి క్రాస్ ఓటింగ్

### మినీ ఇండియాలో బీజేపీ ఘన విజయం

### ఇదీ 'ఈటల' విజయ రహస్యం



'మల్కాజిగిరి' పార్లమెంట్ సెగ్మెంట్ రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల కొంప ముంచింది. కాంగ్రెస్లో సమన్వయ లోపం, బీఆర్ఎస్ క్రాస్ ఓటింగ్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు బీజేపీకి కలిసొచ్చాయి. ఈ సెగ్మెంట్ను బీఆర్ఎస్ అధిష్టానం పెద్దగా పట్టించుకోకపోగా.. కాంగ్రెస్ నేతలు గెలుస్తామనే ధీమాతో ఉండి పెద్దగా దృష్టి సారించకపోవడం ఈటల రాజేందర్ విజయానికి మార్గం సులువైంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో మూడో స్థానానికే పరిమితమైన బీజేపీ.. ఈసారి ఘన విజయం సాధించడమంటే.. కాంగ్రెస్, బీఆర్ఎస్ తప్పిదాలే కారణం అనే చర్చ నడుస్తోంది. సిట్టింగ్ ఎంపీ, సీఎం రేవంత్రెడ్డి చరిష్మాతో మల్కాజిగిరిలో బయటపడతామని కాంగ్రెస్ పార్టీ నేతలు భావించినా.. సీన్ రివర్స్ అయ్యింది. నియోజకవర్గాల ఇన్చార్జిల సమన్వయ లోపం, ఎంపీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్రెడ్డి ప్రచార శైలి పెరగకపోవడంతో నష్టం జరిగింది. పార్టీలో చేరిన కొద్ది సమయంలోనే టికెట్ రావడంతో స్థానికంగా కాంగ్రెస్ నాయకత్వం సీరియస్గా పట్టించుకోలేదనీ తెలుస్తోంది. ఇదే తరుణంలో అభ్యర్థి సైతం ఓటర్లతో సకాలంలో మమేకం కావడంలో విఫలమయ్యారు. దీనికితోడు పార్లమెంట్ ఇన్చార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఎక్కువ సమయం కేటాయించలేదన్న అభిప్రాయం ఆ పార్టీలో వ్యక్తమవుతోంది. మైనంపల్లి మల్కాజిగిరికి ఇన్చార్జియే అయినా.. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్పైనే ఎక్కువ ఫోకస్ పెట్టారని అంటున్నారు. వారంలో నాలుగు రోజులు మెదక్లో.. మూడ్రోజులు మల్కాజిగిరిలో ప్రచారం చేయడంతో కాంగ్రెస్ రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చిందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. మల్కాజిగిరిలో మైనంపల్లి, సీఎం పాచికలు పారకపోగా.. సుపరిచితుడైన పట్నం మహేందర్రెడ్డిపై సైతం నమ్మకం లేకపోవడంతో ప్రజలు కాంగ్రెస్ను తిరస్కరించారు.

### కొంప ముంచిన కేటీఆర్ వ్యాఖ్యలు

మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అందరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే.. కష్టపడితే పనిచేస్తే 'ఎంపీ' గెలుపు పెద్ద కష్టమేమీ కాదు.. గెలుపు బాధ్యత ఎమ్మెల్యేలదే అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పదే పదే చెప్పినా.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఆ దిశగా పని చేయలేదనేది పార్లమెంట్ ఫలితాలను బట్టి చూస్తే స్పష్టంగా తెలిసిపోతుంది. 'మల్కాజిగిరిలో పట్నం సునిత, సికింద్రాబాద్లో దానం నాగేందర్, చేవేళ్లలో రంజిత్రెడ్డికి మాత్రం ఓట్లు వేయొద్దు' అని బీఆర్ఎస్ నాయకత్వం చెప్పడం.. ఎవరికి ఓటు వేసి గెలిపించాలనే సరైన దిశానిర్దేశం చేయకపోవడం కూడా బీజేపీకి అనుకూలంగా పని చేసింది.ఈ వ్యాఖ్యలను ఆదర్శంగా తీసుకున్న పార్టీ క్యాడర్ బీజేపీకి క్రాస్ ఓటింగ్ చేశారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇక గెలిచినా తమ పార్టీ అధికారంలో లేకపోవడంతో నిరాశకు గురైన ఎమ్మెల్యేలు, ఆ దిశగా కృషి చేయనట్టుగా చర్చ నడుస్తోంది. దీనికి తోడు 'రాష్ట్రం, కేంద్రంలో ఎలాగూ అధికారంలో లేము.. ఈ ఎంపీ గెలిచి ఏం చేస్తాం' అనే ఆలోచనలు పార్టీ క్యాడర్కు రావడంతో గంపగుత్తగా బీజేపీకి క్రాస్ ఓటింగ్ చేసినట్టు చర్చ నడుస్తోంది.

### ఈటలకు కలిసొచ్చిందిలా..

మల్కాజిగిరి సెగ్మెంట్కు ఇప్పటి వరకు మూడు సార్లు ఎన్నికలు జరగ్గా.. గడిచిన రెండుసార్లు బీజేపీ మూడో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కానీ మూడోసారి విజయం సాధించింది. ఈటల రాజేందర్ బీఆర్ఎస్ నుంచి బయటికి రావడం, హుజురాబాద్, గజ్వేల్ రెండు నియోజకవర్గాల్లో పోటీ చేసి ఓటమిపాలు కావడం లాంటి సింపతి ఆయన గెలుపునకు కారణంగా తెలుస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను త్వరగా ప్రకటించకపోవడం, బలమైన నాయకులను బరిలో దించకపోవడం, కాంగ్రెస్లో అంతర్గత కుమ్ములాటలు, సమన్వయ లోపం బీజేపీకి కలిసి వచ్చిన మరో అంశంగా చెప్పొచ్చు. దీనికి తోడు ఎంపీ అభ్యర్థి తరపు వారు సైతం నియోజకవర్గాల ఇన్చార్జిలు, రెండో స్థాయి లీడర్లను సమన్వయ పర్చడంలో విఫలమయ్యారు. టికెట్ ఆశించి భంగపడిన కాంగ్రెస్ నేతలు సైతం ప్రచారంలో పెద్దగా కనిపించకపోగా.. కొన్ని ఏరియాలకే పరిమితం కావడం బీజేపీకి కలిసి వచ్చింది. చాలాకాలం ఈటల రాజేందర్ బీఆర్ఎస్లో కొనసాగినందున ఆ పార్టీ క్యాడర్ కొంత బీజేపీకి క్రాస్ ఓటింగ్ చేసినట్టుగా సమాచారం. ఉప్పల్, మేడ్చల్, మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎక్కువగా క్రాస్ ఓటింగ్ జరిగినట్టు చర్చ నడుస్తోంది.

# కరీంనగర్లో మళ్లీ 'బండి'

### రెండుసార్లూ కలిసొచ్చిన రెండు ప్రధాన పార్టీల క్రాస్ ఓటింగ్- 2019లో కాంగ్రెస్, ప్రస్తుత ఎన్నికల్లో బీఆర్ఎస్ క్రాస్ ఓటింగ్



కరీంనగర్ సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్ మరోమారు విజయం అందుకున్నారు. వరుసగా రెండు సార్లు విజయాన్ని అందుకున్న ఆయ నకు గతం కంటే ఈసారి మెజార్టీ పెరగడం గమనార్హం. ఇక్కడి ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య నెలకొన్న వైరం.. రెండుసార్లు ఆయనకు విజయాన్ని కట్టబెట్టింది. ఎన్నికల ప్రారంభం నుంచి మూడు ప్రధానపార్టీలు హెూరాహెూరీగా ప్రచారాన్ని నిర్వహించినా.. చివరి క్షణాల్లో పోలింగ్ నాటికి పరిణామాలు తారుమారవడం గమనార్హం. 2019లో బీఆర్ఎస్ను ఓడించాలని కాంగ్రెస్, 2024లో కాంగ్రెస్ను ఓడించాలని బీఆర్ఎస్ శ్రేణులు చేసిన క్రాస్ ఓటింగ్ ఫలితమే సంజరు గెలుపు నల్లేరు మీద నడకలా సాగిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కరీంనగర్ ఓటర్లు ఎప్పుడూ విభిన్న తీర్పునే ఇచ్చారు. ఇక్కడి ఎంపీలను రెండోమారు ఎన్నుకున్న దాఖలాలు లేవు. అయితే 2019 ఎన్నికల నుంచి మాత్రం ఇక్కడి రాజకీయ పరిస్థితులు, రెండు ప్రధాన పార్టీల మధ్య వైరం బీజేపీ అభ్యర్థి సంజరుని రెండుసార్లు గెలిపించాయి. 2019 ఎన్నికల నాటి పరిస్థితులను ఓసారి పరిశీలిస్తే.. అంతకంటే ఆర్నెళ్ల కిందట ముందస్తు ఎన్నికలకు పోయి రాష్ట్రంలో భారీ మెజార్టీ సీట్లు సాధించి బీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చింది. 2014, 2018 రెండు ఎన్నికల్లోనూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాలనూ క్లీన్ స్వీప్ చేస్తూ వచ్చింది. దాంతో అసెంబ్లీ ఎన్నికల తరువాత ఆర్నెళ్లకే వచ్చిన 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ను ఎలాగైనా ఓడించాలని కాంగ్రెస్ కంకణం కట్టుకుంది. ఆ సమయంలో బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్కు 4,08,768 ఓట్లు రాగా.. కాంగ్రెస్కు 1,79,258 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. దాదాపు 60శాతం కాంగ్రెస్ ఓటింగ్ అంతా క్రాస్ ఓటింగ్ రూపంలో బీజేపీకి మళ్లింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నడూ కనీసం ఖాతా తెరవని బీజేపీ.. ఆ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజరుకి ఏకంగా 4,98,276ఓట్లు పోలై 89, 508 ఓట్ల మెజార్టీతో గెలిచింది. ఇప్పుడు 2019 సీన్ మళ్లీ రిపీట్ అయిందనే చెప్పొచ్చు. అయితే, గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి క్రాస్ ఓటింగ్ సంజరుకి కలిసొస్తే.. ఈసారి బీఆర్ఎస్ నుంచి వచ్చిన క్రాస్ ఓటింగ్ విజయాన్ని కట్టబెట్టింది. అందుకు మొన్నటి అసెంబ్లీలో ఆయా పార్టీలు సాధిం చిన మొత్తం ఓట్లు.. ఇప్పుడు పార్లమెంట్లో పోలైన ఓట్ల తేడానే అద్దం పడుతోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కలిపి కాంగ్రెస్కు 5,12,352ఓట్లు రాగా నాలుగు స్థానాల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ పార్టీకి ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కలిపి 5,17,601ఓట్లు రాగా.. మూడు స్థానాల్లో గెలిచింది. బీజేపీ ఏ ఒక్క స్థానం లోనూ ఖాతా తెరవకపోగా.. ఏడు సెగ్మెంట్లలో కలిపి 2,50,400ఓట్లు మాత్రమే వచ్చాయి. అయితే, సరిగ్గా ఆర్నెళ్ల తరువాత జరిగిన పార్లమెంట్ పోలింగ్లో ఆయా ప్రధాన పార్టీలకు వచ్చిన ఓట్ల తేడాను చూస్తే ఈసారి బీఆర్ఎస్ నుంచి బీజేపీకి క్రాస్ ఓటింగ్ జరిగినట్టు స్పష్టమవుతోంది. ఈ ఎన్నికల్లో ఏకంగా 5,85,116ఓట్లు సాధించి.. 2,25,209ఓట్ల మెజార్టీతో సంజరు మరోమారు విజయం సాధించారు. అయితే నలుగురు ఎమ్మెల్యేలు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం వంటి పరిస్థితుల్లో అభ్యర్థిని ఆలస్యంగా ప్రకటించినా.. క్షేత్రస్థాయిలో పని చేసినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్లూ సాధించకపోగా 3,59,907ఓట్లు మాత్రమే సాధించింది. ఇదే సమయంలో గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నాయని భావించిన బీఆర్ఎస్ చివరి నిమిషంలో పోలింగ్ సమ యానికి చేతులెత్తేసిందిజ ఈ పార్టీ అసెంబ్లీ పోరులో సాధించిన 5,17,601ఓట్లలో 2,82,163 ఓట్లు మాత్రమే సాధించి మూడోస్థానంలో నిలిచింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ను పార్లమెంట్లో ఓడించాలని భావించిన క్షేత్రస్థాయి బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున బీజేపీకి క్రాస్ఓటింగ్ చేయించారన్న విమర్శలకు ఈ ఎన్నికల ఫలితాలు అద్దం పడుతుండటం గమనార్హం.

# మాట నిలుపుకున్న చంద్రబాబు.. తీరనున్న ఆంధ్రుల కల..




అమరావతి: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 2019 ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యారు. కాగా ఆ ఎన్నికల్లో వైసీపీ 151 యొక్క స్థానాల్లో గెలిచి చరిత్ర సృష్టించింది. అయితే కనకపు సింహాసనంపై శునకాన్ని కూర్చోబెట్టినా మునుపటి గుణము వదలదన్న సామెతకు వైసీపీ నేతలు నిదర్శనంగా నిలిచారు. ప్రజాసమస్యలపై చర్చించాల్సిన బహిరంగ సభలో ప్రతిపక్ష నేతలను వ్యక్తిగతంగా విమర్శిస్తూ అవమానించారు. చివరికి అటు వైసులోనూ, ఇటు రాజకీయ పరిజ్ఞానంలోనూ పెద్దవారైన చంద్రబాబును సైతం పలుమార్లు అవమానించారు. ఒకానొక సంధర్భంలో అసెంబ్లీలో ఉన్నామన్న సంగతి కూడా మరిచిపోయి చంద్రబాబు కుటుంబసభ్యులపై సైతం వైసీపీ నేతలు వ్యక్తిగత విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో భావోద్వేగానికి గురైన చంద్రబాబు తాను మళ్లీ అసెంబ్లీలో అడుగుపెట్టడమంటూ జరిగితే అది తాను సీఎం అయిన తరువాతనే అని భీష్మ శపథం చేసి అసెంబ్లీలో నుండి బయటకు వచ్చేశారు. అలానే ఆంధ్రా రాజధాని అమరావతి అని తేల్చి చెప్పారు. అలా శపథం చేసిన అసెంబ్లీ నుండి బయటకు వచ్చిన చంద్రబాబు మళ్లీ అసెంబ్లీలో అడుగుపెట్టలేదు. అయితే నాడు చేసిన శపథం ప్రకారమే 2024 ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచారు. 2019 ఎన్నికల్లో టీడీపీకి వచ్చినన్ని సీట్లు కూడా 2024 ఎన్నికల్లో వైసీపీకి రాలేదు.

జూన్ 9న అసెంబ్లీలో అడుగుపెట్టనున్న చంద్రబాబు..

తాను అసెంబ్లీలో అడుగు పెట్టడం అంటూ జరిగితే అది సీఎం అయిన తర్వాతనే అని చంద్రబాబు నాయుడు ఆనాడు చేసిన శపథాన్ని నిలుపుకోనున్నారు. 2024 ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నెల 9వ తేదీన చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

నెరవేరనున్న ఆంధ్రుల కల..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి ఇప్పటికీ 10 సంవత్సరాలు అయిందది. అయితే దశాబ్దకాలం గడుస్తున్న నేటికి ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని గాని, ప్రత్యేక హోదా గాని లేదు. నవ్యాంధ్ర ఏర్పడిన తర్వాత 2014లో మొదటిసారిగా ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకిరాగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఆయన ప్రకటించడమే కాకుండా అక్కడ రాజధాని నిర్మాణ పనులు కూడా ప్రారంభించారు. అయితే ఊహించని రీతిలో 2019 ఎన్నికల్లో టీడీపీ అధికారాన్ని కోల్పోయింది. అలానే వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమరావతిని పక్కన పెట్టేశారు. అలానే మూడు రాజధానుల ప్రస్తావన తీసుకొచ్చారు. అయితే గత ఐదేళ్లలో మూడు రాజధానుల్లో కనీసం ఒక్క రాజధాని నిర్మాణానికి సంబంధించిన ప్రనాళిక రూపుదిద్దుకోలేదు. ఓవైపు రాజధాని లేదు మరోవైపు ప్రత్యేక హోదా రాలేదు. దీనితో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఈ నేపథ్యంలో ఆంధ్రుల రాజధాని కల కలగానే మిగిలిపోయింది. అయితే ఎవరు ఊహించని రీతిలో 2024 ఎన్నికల్లో కూటమి అత్యధిక మెజారిటీతో గెలుపొందింది. దీనితో వాడిపోయిన ఆంధ్రుల రాజధాని కల మళ్ళీ చిగురించింది. పైగా ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ టీడీపీ కూటమిలో భాగంగా ఉండడం కూడా ఆంధ్రకు కలిసి వస్తుందని అందరూ భావిస్తున్నారు. చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని ప్రకటించారని, కనుక ఆయన దాన్ని డెవలప్ చేస్తారని అందరూ ఆశిస్తున్నారు. అలానే అమరావతి నిర్మాణం పనులు చేస్తూనే, ఆంధ్రులకు రావాల్సిన ప్రత్యేక హోదాను కూడా చంద్రబాబు నాయుడు తీసుకువస్తారని, పైగా బీజేపీ కూటమిలో భాగంగా ఉండడం చేత ఆంధ్రాకు ప్రత్యేకహోదా కచ్చితంగా వస్తుందనే అభిప్రాయంతో ప్రజలు ఉన్నట్టు తెలుస్తోంది.

## ఒకే జిల్లాకు చెందిన ఏడుగురు ఎంపీగా గెలుపొందారు.. ఎక్కడంటే..



ఢిల్లీ : ఎంతో ఉత్కంఠ రేపిన ఎన్నికల సార్వత్రిక ఎన్నికల పర్వం ముగిసింది. వార్ వన్ సైడే అనుకున్న వారందరికీ బిగ్ షాక్ ఇచ్చాయి ఎలక్షన్ రిజల్ట్స్. ఈ ఎన్నికలు దేశ రాజకీయ చరిత్రలోనే ఎన్నో రికార్డులకు కేరాఫ్‌గా మారింది. అలాంటి రికార్డులలో ప్రత్యేకమైన ఒక అంశం గురించి ఇవాళ మనం తెలుసుకుందాం. సాధారణంగా ఒక జిల్లాలో అనేక మంది రాజకీయ నాయకులు ఉంటారు. వారిలో ఎవరో కొందరు మాత్రమే పదవులను చేపట్టే అవకాశం ఉంటుంది. కానీ, ఈ జిల్లాకు చెందిన నాయకులు మాత్రం.. దేశాన్నే ఆశ్చర్యపరిచారు. ఎందుకంటే.. ఈ జిల్లాకు చెందిన కీలక నాయకులంతా ఎంపీలుగా గెలుపొందారు. ఒకరు కాదు ఇద్దరు కాదు.. ఏకంగా ఏడుగురు నాయకులు ఎంపీలుగా గెలుపొంది పార్లమెంట్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. మరి ఆ జిల్లా ఏది? ఏ రాష్ట్రంలో ఉంది? ఇంట్రస్టింగ్ వివరాలు మీకోసం.. ఎన్నికల కమిషన్ వివరాల ప్రకారం.. తొలిసారిగా జిల్లాకు చెందిన ఏడుగురు నాయకులు లోక్‌సభ ఎన్నికల్లో అద్వితీయ విజయాన్ని నమోదు చేశారు. ఈ నేతలంతా ఉత్తరప్రదేశ్‌లోని వివిధ లోక్‌సభ స్థానాల నుంచి గెలుపొందారు. అయితే, వీరందరూ సమాజ్‌వాదీ పార్టీకి చెందిన వారే కావడం విశేషం. అందులోనూ ఇటావా జిల్లాకు చెందిన వారు కావడం మరింత విశేషం. 1999 తరువాత ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ అద్భుత ప్రదర్శన చేసి ఈసారి 37 లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకుంది. ఈ విజయం అఖిలేష్ యాదవ్, సమాజ్‌వాదీ పార్టీతో పాటు.. కాంగ్రెస్‌కు కూడా ఎంతో కీలకంగా మారింది. అయితే, ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో ఇటావాకు చెందిన ఏడుగురు నేతలు అపూర్వ రికార్డ్ నమోదు చేశారు. ఇటావా నుంచి జితేంద్ర దోహ్రే, కనౌజ్ నుంచి ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్, మెయిన్‌పురి నుంచి డింపుల్ యాదవ్, అజంఘడ్ నుంచి ధర్మేంద్ర యాదవ్, బదౌన్ నుంచి ఆదిత్య యాదవ్, ఫిరోజాబాద్ నుంచి అక్షయ్ యాదవ్, ఎటా నుంచి దేవేశ్ షాక్యా గెలుపొందారు. కాగా, ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో యాదవ కుటుంబానికి చెందిన ఐదుగురు అభ్యర్థులు విజయం సాధించారు. ఈ దఫా ఎన్నికల్లో అఖిలేష్ తన కుటుంబ సభ్యులకు మినహా యాదవ అభ్యర్థులకు ఎక్కువగా టిక్కెట్ ఇవ్వలేదు. అంతేకాదు.. నలుగురు ముస్లిం అభ్యర్థులను మాత్రమే రంగంలోకి దించారు. టికెట్ దక్కిన నేతలంతా ఎన్నికల్లో గెలుపొందడం విశేషం. రాంపూర్, కైరానా, మొరాదాబాద్, సంభాల్ స్థానాల్లో సమాజ్ వాదీ పార్టీ ముస్లిం అభ్యర్థులను నిలబెట్టింది. వీరంతా గెలుపొందారు.

## రానున్న మూడ్రోజులు ఏపీలోని ఈ జిల్లాల్లో భారీ వర్షాలు, పిడుగులు




ఢిల్లీ : ఓ వైపు నైరుతి రుతు పవనాల, మరోవైపు దక్షిణ కోస్తా- ఉత్తర తమిళనాడు ప్రాంతంలో విస్తరించిన ఆవర్తనం కొనసాగుతుండటం వల్ల రానున్న 3-4 రోజులు ఏపీలో భారీ వర్షాలు పడనున్నాయని ఐఎండీ తెలిపింది. కొన్ని జిల్లాల్లో అయితే రేపు వర్షాలు దంచి కొట్టనున్నాయి. ఏయే జిల్లాల్లో వర్షాలున్నాయో తెలుసుకుందాం నైరుతి రుతు పవనాలు క్రమంగా రాష్ట్రమంతటా విస్తరిస్తున్నాయి. దాంతో పాటు చురుగ్గా ఉండటం వల్ల మోస్తరు నుంచి భారీ వర్షసూచన జారీ అయింది. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, సత్యసాయి, కడప, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి, విజయనగరం జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడనున్నాయి. ఇక ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, నంద్యాల, కడప జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడనున్నాయి. ఇక రేపు అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, నెల్లూరు, నంద్యాల, కర్నూలు, విజయనగరం, అనకాపల్లి, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడనున్నాయి. వర్షాలు పడేటప్పుడు పిడుగులు పడే ప్రమాదమున్నందున బహిరంగ ప్రదేశాలు, చెట్ల కింద ఉండవద్దని విపత్తు నిర్వహణ శాఖ సూచించింది. ఇక జూన్ 7వ తేదీ నుంచి రుతు పవనాలు మరింతగా విస్తరించనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. వచ్చేవారంలో ఏపీలో వర్షపాతం మరింతగా పెరగనుందని తెలుస్తోంది. ఏదేమైనా జూన్ నెలలో మాత్రం సాధారణం కంటే ఎక్కువే వర్షాలు పడనున్నాయని సమాచారం.

## ఆ రోజున తెలంగాణ తల్లి ఉత్సవాలను నిర్వహిస్తాం



హైదరాబాద్ : పదేళ్ల సుదీర్ఘ కాలం తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ 63 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన పార్టీగా దేశం అంతటా తెలిసేలా తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ ప్రణాళికలు రూపొందిస్తోంది. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఎన్నికల కోడ్ ఉండటంతో స్వేచ్ఛగా ఉత్సవాలను స్వేచ్ఛగా నిర్వహించ లేదనే భావనతో ఉన్న ప్రభుత్వం డిసెంబర్ 9న అంటే కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా సచివాలయంలోని అన్ని కార్యాలయాల్లో తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అదేరోజు తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించబోతున్నామని స్పష్టం చేశారు. అయితే, ఉత్సవాలకు సోనియాగాంధీని ఆహ్వానిస్తున్నామని వెల్లడించారు. ఇక సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇక నంచి ప్రతి ఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.?

## సీఎం రాజీనామాతో అసెంబ్లీ రద్దు.. నోటిఫికేషన్ విడుదల చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్




అమరావతి : ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ఘటన విజయం సాధించింది. ఏకంగా 164 స్థానాల్లో విజయం సాధించి రాష్ట్ర చరిత్రలోనే సరికొత్త రికార్డును నెలకొల్పింది. మరోవైపు వైసీపీ ఘోర ఓటమిని మూటగట్టుకుంది. 2019 ఎన్నికల్లో 151 స్థానాలను కైవసం చేసుకున్న పార్టీ ఆ పార్టీ తాజాగా జరిగిన ఎన్నికల్లో 11 స్థానాలకు పడిపోయింది. దీంతో సీఎం జగన్ మంగళవారం సాయంత్రమే తన పదవికి రాజీనామా చేస్తున్నట్లుగా ప్రకటించారు. ఈ మేరకు ఆయన రాజీనామా పత్రాన్ని గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అందజేశారు. ఈ క్రమంలోనే ఏపీ 15వ అసెంబ్లీని రద్దు చేస్తూ బుధవారం సాయంత్రం గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. అదేవిధంగా జూన్ 9న అమరావతిలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయనతో పాటు మరికొంత మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు

## చంద్రబాబు, పవన్ టార్గెట్ వీళ్లే ?..



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు త్వరలో ప్రమాణస్వీకారం చెయ్యడానికి సిద్ధం అవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం కొలువుతీరడానికి కౌంట్ డౌన్ మొదలైయ్యింది. ఇదే సందర్భంలో ఇంతకాలం జగన్ ప్రభుత్వంలో మంత్రులుగా పని చేసిన కొంత మంది వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని తెలిసింది. అల్లుడి దెబ్బకు అడ్రస్ లేకుండాపోయిన అంబటి రాంబాబు, పవన్ ను టార్గెట్ చేస్తే, ఇక్కడ వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో వైసీపీ నాయకులు మంత్రులుగా పని చేశారు. వారిలో పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, అంబటి రాంబాబు, కొడాలి నాని, పేర్ని నాని, అనీల్ కుమార్ యాదవ్, ఆర్ కే రోజా, గుడివాడ అమర్నాథ్ తదితరులు ఉన్నారు. ఈ మంత్రులు ఏపీ శాఖలు అప్పగించారు. ఒక్కో శాఖకు వైసీపీ ప్రభుత్వం ఎన్ని వేల కోట్ల రూపాయలు కేటాయించింది అని ఆరా తియ్యాలని చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ సిద్ధం అవుతున్నారని తెలిసింది. వైసీపీ ప్రభుత్వంలో ఏపీ శాఖలో ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. పనులు చేసిన కాంట్రాక్టర్లు ఎవరు, అసలు పనులు చేశారా అని మొత్తం బయటకులాగాలని కూటమి ప్రభుత్వం సిద్ధం అవుతోందని తెలిసింది. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం త్వరలో కొలువు తీరుతున్న సందర్భంగా వైసీపీ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, అంబటి రాంబాబు, కొడాలి నాని, పేర్ని నాని, అనీల్ కుమార్ యాదవ్, ఆర్ కే రోజా, గుడివాడ అమర్నాథ్ తదితరుల మంత్రులుగా ఉన్న సమయంలో వారి శాఖల్లో పని చేస్తున్న అధికారులు హడలిపోతున్నారని తెలిసింది. వైఎస్ జగన్ హయాంలో పని చేసిన మంత్రులు అభివృద్ధి పేరుతో ఎంత మింగేశారు అని వాస్తవాలు తెలుసుకోవాలని టీడీపీ, జనసేన నాయకులు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ముందు డిమాండ్ చెయ్యడానికి సిద్ధం అవుతున్నారని తెలిసింది. కుప్పంలో చంద్రబాబును ఓడించడానికి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి అనేక ప్రయత్నాలు చేసిన విషయం తెలిసిందే. అలాగే పిఠాపురంలో పవన్ కల్యాణ్ ను ఓడించడానికి రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అనేక ప్రయత్నాలు చేసిన విషయం తెలిసిందే. ఇలా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఓటమికి శక్తివంచనలేకుండా పని చేసిన పెద్దిరెడ్డిని చంద్రబాబు, పవన్ కల్యాణ్ టార్గెట్ చేసే అవకాశం ఉందని తెలిసింది. జగన్ ప్రభుత్వంలో పెద్దిరెడ్డి ఐదు సంవత్సరాలు మంత్రిగా పని చేశారు. ఇక అంబటి రాంబాబు, ఆర్ కే రోజా, అనీల్ కుమార్ యాదవ్, కొడాలి నాని, పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్ కథ కూడా చూడాలని చంద్రాబాబు, పవన్ కల్యాణ్ ఆలోచిస్తున్నారని తెలిసింది. మొత్తం మీద ఈ నాయకుల శాఖల్లో పని చేస్తున్న అధికారులు ఇప్పుడు కొత్త ప్రభుత్వం అడగబోయే ప్రశ్నలకు ఏం సమాధానం చెబుతారో వేచి చూడాలని ప్రజలు అంటున్నారు.

## బీజేపీని దేవుడు కూడా క్షమించలేదు






హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై స్పందిస్తూ.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు తెలంగాణ సీఎం, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. హైదరాబాద్?లోని సీఎం నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో వంద రోజుల్లో గ్యారెంటీలను అమలు చేశామని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. కాంగ్రెస్? ప్రభుత్వ పాలన నచ్చితే ఓటు వేయాలని లోక్?సభ ఎన్నికల్లో ప్రజలను అడిగామని తెలిపారు. అందుకే రాష్ట్రంలో 8 మంది కాంగ్రెస్? ఎంపీ అభ్యర్థులు గెలిచారని హర్షం వ్యక్తం చేశారు. వంద రోజుల కాంగ్రెస్ పాలన తర్వాత 41 శాతం ఓట్లు కాంగ్రెస్?కు పడ్డాయని రేవంత్ తెలిపారు. అసెంబ్లీ ఓట్ల శాతం కంటే ఎక్కువగా లోక్?సభ ఎన్నికల్లో వచ్చాయని పేర్కొన్నారు. కాంగ్రెస్? పరిపాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని వ్యాఖ్యానించారు. 8 ఎంపీ సీట్లు గెలిపించిన కాంగ్రెస్? నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. 2019లో 3 సీట్లు ఉంటే ఇప్పుడు ఆ మూడు కాస్త 8 ఎంపీ సీట్లుగా మారాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇక, ప్రతిపక్ష బీఆర్?ఎస్? ఏడు సీట్లలో డిపాజిట్లు కోల్పోయిందని సీఎం రేవంత్? రెడ్డి ఎద్దేవా చేశారు. 7 సీట్లలో బీజేపీను గెలిపించి బీఆర్?ఎస్? నేతలు అవయవదానం చేశారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బీఆర్?ఎస్? నుంచి బలహీన అభ్యర్థులను బరిలోకి దింపి బీజేపీ నేతల గెలుపు కోసం కేసీఆర్? కృషి చేశారని రేవంత్ ఆరోపించారు. గత ఎన్నికల్లో బీఆర్?ఎస్?కు? వచ్చిన 22 ఓట్ల శాతాన్ని ఈ ఎన్నికల్లో బీజేపీకి బదిలీ చేశారని ఆరోపించారు. 2001 నుంచి 2023 వరకు సిద్దిపేటలో బీఆర్?ఎస్?కు మెజార్టీ వచ్చిందన్న రేవంత్ రెడ్డి.. సిద్దిపేటలో బీఆర్?ఎస్? ఓట్లను హరీశ్? రావు బీజేపీకి బదిలీ చేయించారని ఆరోపించారు. అందుకే బీఆర్?ఎస్? ఓటింగ్? 16.5 శాతానికి పడిపోయిందన్నారు. అచేతనావస్థలో బీఆర్?ఎస్? ఉందని, ఆ పార్టీకి మిగిలింది బూడిదే అంటూ విమర్శించారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు తమ వ్యవహారశైలిని మార్చుకోవాలని రేవంత్ హితవు పలికారు. మరోవైపు, బీజేపీపైనా విమర్శలు గుప్పించారు రేవంత్ రెడ్డి. మోడీ కాలం చెల్లిందని ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో మోడీ గ్యారంటీని దేశ ప్రజలు తిరస్కరించారని తెలిపారు. ప్రధాని పదవికి తక్షణమే మోడీ రాజీనామా చేయాలన్నారు. మోడీ రాజీనామా చేయాలని కాంగ్రెస్? డిమాండ్? చేస్తుందన్నారు సీఎం రేవంత్. రాముడి పేరుతో రాజకీయం చేసిన బీజేపీని.. ఆ దేవుడు కూడా క్షమించలేదంటూ విమర్శించారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి రేవంత్ వెళ్తారా?

తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా పార్టీ గెలుపు ఓటములకు తానే బాధ్యుడినన్న రేవంత్.. తన జిల్లా అయిన మహబూబ్?నగర్?లో పార్టీ ఓటమికి తాను బాధ్యత వహిస్తున్నట్లు చెప్పారు. ఏపీలో ఏ ప్రభుత్వం వచ్చినా సామరస్యంగానే సమస్యలు పరిష్కరించుకుంటామని తాను గతంలోనే చెప్పానన్నారు. చంద్రబాబు ప్రమాణస్వీకారానికి ఆహ్వానిస్తే తప్పకుండా వెళ్తానని స్పష్టం చేశారు. మరోవైపు, ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలను నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## ఆ నియోజకవర్గంలో నోటాకు
## లక్షా 70 వేల ఓట్లు.. లోక్‌సభ ఎన్నికల్లో సంచలనం




ఢిల్లీ: ప్రజాస్వామ్యంలో నచ్చిన వ్యక్తిని ప్రజా ప్రతినిధిగా ఎన్నుకునే హక్కు ప్రతీ ఓటర్‌కు ఉంది. అలాగే.. ఏ అభ్యర్థి నచ్చకుంటే నోటా కు ఓటేయొచ్చు. ఇందుకోసమే 2013లో నోటాను కేంద్ర ఎన్నికల సంఘం తీసుకొచ్చింది. అయితే ఈ సార్వత్రిక ఎన్నికల్లో నోటా సరికొత్త రికార్డు సృష్టించింది. మధ్యప్రదేశ్ ఇండోర్ పార్లమెంట్ స్థానంలో ఈసారి ఏకంగా నోటాకు లక్షన్నరకు పైగా ఓట్లు పడ్డాయి. విశేషం ఏంటంటే.. ఇక్కడ బీజేపీ అభ్యర్థి శంకర్ లాల్వానీ 9,90,698 ఓట్లు పోల్‌కాగా, రెండో స్థానంలో నోటా ఓట్లు(1,72,798) ఉన్నాయి. మూడో స్థానంలో బీఎస్పీ అభ్యర్థి సంజయ్ సోలంకీ 20,104 ఓట్లతో నిలిచారు. విచిత్రం ఏంటంటే.. కాంగ్రెస్ తమ ఓట్లను నోటాకే ఓటేయాలని ప్రచారం చేయడం. ఎందుకంటే కాంగ్రెస్ తరఫున ఇక్కడ నామినేషన్ వేసిన అక్షయ్ కంతీ బామ్.. చివరి నిమిషంలో తన నామినేషన్ విత్‌డ్రా చేసుకుని బీజేపీలో చేరారు. ఇది కాంగ్రెస్‌కు పెద్ద షాకే ఇచ్చింది. ఈ పరిణామంపై ఇక్కడి నుంచి ఏడుసార్లు నెగ్గిన అభ్యర్థి, లోక్‌సభ మాజీ స్పీకర్ సుమిత్రా మహాజన్ సైతం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక్కడి నుంచి ప్రత్యామ్నాయ అభ్యర్థిని బరిలో నిలపాలని కాంగ్రెస్ భావించినా.. అందుకు మధ్యప్రదేశ్ హైకోర్టు అంగీకరించలేదు. దీంతో అనివార్యంగా పోటీ నుంచి వైదొలగింది. అయితే బరిలో నిలిచిన వాళ్లకు మద్దతు ఇవ్వకుండా.. నోటాకు ఓటేయాలని ప్రచారం చేసింది కాంగ్రెస్. తద్వారా తమ పార్టీ అభ్యర్థిని లాక్కెల్లిన బీజేపీకి నోటా ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ప్రయత్నించింది.

నోటా చరిత్ర తిరగేస్తే..

ఇది నియోజకవర్గంలో పోలైన మొత్తం ఓట్లలో 5 శాతంఅక్కడ జేడీయూ అభ్యర్థి

2019లో బీహార్ గోపాల్‌గంజ్(ఎస్సీ)లో 51,660 నోటా ఓట్లు పడ్డాయి.డాక్టర్ అలోక్ కుమార్ సుమన్ 5,68,160 ఓట్లతో గెలుపొందారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడు నీలగిరిలో 46, 559 నోటా ఓట్లు పడ్డాయి.

## గెలుపు, ఓటములు సహజం..
## నంబర్స్ గేమ్ కొనసాగుతుంది: మోదీ



ఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల ఫలితాలతో కేంద్రంలో హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకుంది ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కార్. అయితే గత రెండు పర్యాయాల్లోనూ (2014, 2019) సొంతంగా మెజార్టీ సాధించిన కాషాయ పార్టీ.. ఈసారి మెజార్టీ(272) కంటే తక్కువ స్థానాలకే పరిమితమైంది. కేవలం 220 సీట్లను గెలుచుకున్న బీజేపీ.. ఎన్డీయే కూటమి మిత్రపక్షాల సాయంతో ముచ్చటగా మూడోసారి అధికారాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ క్రమంలో బుధవారం మోదీ 2.0లో చివరి కేంద్ర కేబినెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమేనని అన్నారు. అయితే నంబర్స్ గేమ్ మాత్రం కొనసాగుతుందని పేర్కొన్నారు. 'గత పదేళ్లలో ఎన్నో మంచి పనులు చేశాం. అదే మంచిని ఇక ముందు కూడా కొనసాగిస్తాం. గెలుపు, ఓటములు రాజీకీయాల్లో భాగం నంబర్స్ గేమ్ కొనసాగుతుంది' అని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర కేబినెట్‌లోని మంత్రుల పనితనాన్ని మెచ్చుకున్నారు. పదేళ్లుగా ఎంతో కష్టపడి పనిచేసినందుకు, తమ విలువైన సేవలను అందించి ప్రభుత్వానికి సహకరించినందుకు ధలు తెలిపాన్యవాదారుభవన్‌కు మోదీ బయలుదేరారు.. సమావేశం అనంతరం ప్రధాని పదవికి రాజీనామా సమర్పించేందుకు రాష్ట్రపతి  మోదీ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. అలాగే కొత్త ప్రభుత్వం కొలువు దీరేవరకు వరకు కొనసాగవలసిందిగా మోదీ, మంత్రిమండలిని కోరినట్లు రాష్ట్రపతి భవన్ ఒక ప్రకటనలో తెలిపింది. శనివారం మూడోసారి ప్రధానిగా పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టులో చుక్కెదురు



న్యూఢిల్లీ: ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది.లిక్కర్ స్కాం కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న కేజ్రీవాల్.. మధ్యంతర బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ కోర్టు తిరస్కరించింది. కాగా వైద్య పరీక్షలు నిర్వహించుకునేందుకు ఏడు రోజుల పాటు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కేజ్రీవాల్ ఈ పిటిషన్ వేశారు. దీనిపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. కేజ్రీవాల్‌కు వైద్య పరీక్షలు నిర్వహించాలని తీహార్ జైలు అధికారులను కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను జూన్ 7కు వాయిదా వేసింది.

## ఎన్నికల ఫలితాలు తారుమారు..
## భారీగా తగ్గిన అంబానీ, అదానీల సంపద



ఢిల్లీ :లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అంచనాలు తారుమారయ్యాయి. ఫలితంగా దేశీయ స్టాక్ మార్కెట్‌లు భారీగా క్రాష్ అయ్యాయి. దీంతో భారత చెందిన అదానీ ఎంటర్ ప్రైజెస్ అధినేత గౌతమ్ అదానీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ నికర సంపద భారీగా తగ్గింది. దేశంలో లోక్‌సభ ఎన్నికల ఫలితాల ప్రభావం దేశీయ స్టాక్ మార్కెట్‌లపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపించాయి. లోక్‌సభ ఫలితాలకు ముందు విడుదలైన ఎగ్జిట్ పోల్స్ అనుగుణంగా.. బీజేపీ ఆ స్థాయిలో సీట్లులో రాణించకపోవడం.. అనూహ్యంగా కాంగ్రెస్ పుంజుకోవడంతో స్టాక్ మార్కెట్లు క్రాష్ అయ్యాయి. దీంతో అంబానీ, అదానీ నికర సంపద క్షీణించినట్లు తెలుస్తోంది. ముఖేష్ అంబానీ 8.99 బిలియన్ డాలర్ల సందప క్షీణించింది. ప్రస్తుతం ముఖేష్ అంబానీ సంపద 106 బిలియన్ డాలర్లతో ప్రపంచంలోని అత్యంత సంపన్నుల జాబితాలో 11వ స్థానంలో ఉన్నారు. గౌతమ్ అదానీ నికర విలువ ఒక్క రోజులో 24.9 బిలియన్ డాలర్లు పడిపోయింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం బుధవారం నాటికి అయన సంపద 97.5 బిలియన్ డాలర్లుగా ఉంది. గౌతమ్ అదానీ ప్రస్తుతం ప్రపంచ సంపన్నుల జాబితాలో 15వ స్థానంలో ఉన్నారు. ముఖేష్ అంబానీ తర్వాత భారత్‌లో రెండవ అత్యంత సంపన్న వ్యక్తిగా నిలిచారు.

# లక్ష్యాన్ని చేరుకోని ఇరు పార్టీలు!




ఢిల్లీ: దేశవ్యాప్తంగా 543 లోక్‌సభ స్థానాలకు ఏడు దశల్లో జరిగిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ దాదాపుగా ఒక కొలిక్కి వచ్చింది. అబ్ కి బార్... 400 పార్' అన్న నినాదంతో ఎన్నికల బరిలోకి దిగిన భారతీయ జనతా పార్టీ కూటమి (ఎన్డీయే) ఆ లక్ష్యాన్ని అందుకునే లక్షణాలు దాదాపుగా కనిపించకపోగా... అధికార పక్షాన్ని గద్దె దింపుతాం... 295 స్థానాలతో పగ్గాలు చేపడతాం అని బీరాలకు పోయిన కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి (ఇండియా) కూడా తన లక్ష్యానికి దగ్గరలోనే నిలిచిపోయింది. కాకపోతే గత ఎన్నికల్లో కేవలం 52 స్థానాలు మాత్రమే సాధించి ప్రధాన ప్రతిపక్ష పార్టీ హోదా కూడా కోల్పోయిన కాంగ్రెస్ ఈ సారి వంద సీట్ల వరకూ సాధించడం ఆ పార్టీకి ఊరటనిచ్చే అంశం. ప్రస్తుతానికి ఎన్డీయే, ఇండియా కూటమి భాగస్వాముల్లో ఫిరాయింపుల్లాంటివేవీ కనిపించడం లేదు కానీ.. ఫలితాలన్నీ వెలువడిన తరువాత అసలు రాజకీయం మొదలకానుంది. సరే.. రెండు ప్రధాన కూటములు తమ తమ లక్ష్యాలను సాధించలేక పోయాయి? ఎందుకు? అతి విశ్వాసమా? లేక వ్యూహ రచన లోపమా?

ఎన్డీయేలో ఏం కొరవడింది?

ముందుగా ఎన్డీయే కూటమి విషయం చూద్దాం. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయం నుంచి ఎన్నికల రణనీతిని సమర్థంగా అమలు చేయడంలో మోడీ చాలా దిట్ట అన్న పేరు ఉంది. మోడీ-అమిత్ షాల ద్వయం అప్పట్లో కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాగా.. తరువాతి కాలంలో బీజేపీ వెనకుండి నడిపించే ఆర్ఎస్ఎస్ కార్యకర్తల బలాన్ని, క్రమశిక్షణను ఆసరాగా చేసుకుని జాతీయ స్థాయి ఎన్నికల్లోనూ తమ సత్తా చాటగలిగారు. ప్రతి నియోజకవర్గంలోని ఒక్కో పోలింగ్ బూత్‌కు బాధ్యులుగా కొందరు కార్యకర్తలను నియమించడం... ప్రణాళికాబద్ధంగా ప్రచారం సాగించడం... తమకుతాము ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం మోడీ-అమిత్ షాల శైలి రాజకీయాలని అర్థమవుతుంది. ఈ శైలితోనే మోడీ ప్రధానిగా రెండుసార్లు గెలవగలిగారనడం అతిశయోక్తి కాదు. 2019 నాటి ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 303కుపైగా సీట్లు సాధించి రికార్డు సృష్టించింది కూడా. అయితే ఈ విజయంలో భాగమైన చాలామంది భాగస్వామ్య పక్షాలను నిలబెట్టుకోలేకపోయిందన్నది కూడా నిష్టూర సత్యం. భాగస్వామ్య పక్షాలు చాలావరకూ తప్పుకున్న నేపథ్యంలో బీజేపీ కొత్త మిత్రులను వెతుక్కునే ప్రయత్నాలు చేసింది. కాకపోతే ఈ మిత్రత్వం ప్రభావం తక్కువే అన్నది తాజా ఫలితాల నేపథ్యంలో స్పష్టమవుతోంది.

కాంగ్రెస్ మాటేమిటి?

ఒకప్పుడు దేశంలోని అత్యధిక లోక్‌సభ స్థానాలు (రాజీవ్ గాంధీ హయాంలో 425) సాధించిన... దశాబ్దాల పాటు దేశ రాజకీయాలను ఏకపక్షంగా శాంసిన కాంగ్రెస్ పార్టీ పదేళ్లలో గణనీయంగా బలహీన పడిపోయిన విషయం అందరికీ తెలిసిన విషయమే. పార్టీ రాజకీయాలన్నింటికీ ఢిల్లీని కేంద్రం చేసుకోవడం.. నమ్మకంగా పనిచేసిన సీనియర్ నేతలను నిరాదరించడం, సమయానకూలంగా వ్యూహాలను, కార్యాచరణను మార్చుకోకపోవడం వంటివన్నీ కాంగ్రెస్ పతనానికి కారణాలుగా చెప్పవచ్చు. అయితే 2019 ఎన్నికల్లో అతి స్వల్ప స్థానాలకు పరిమితమైన తరువాత గానీ ఈ పార్టీ తగిన పాఠలు నేర్చుకోలేకపోయింది. ఎన్డీయే దెబ్బకు కుదేలు కాగా మిగిలిన జవసత్వాలు కొన్నింటినైనా ఒక్కటి చేసుకుని మళ్లీ పైకి ఎదిగే ప్రయత్నాలు మొదలుపెట్టంది. పార్టీ అధ్యక్షుడిగా వైఫల్యాలు మూటకట్టుకున్న రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా జరిగిన భారత్ జోడో యాత్ర కానీ.. భారత్ న్యాయ యాత్ర కానీ రాహుల్ గాంధీపై అప్పటివరకూ ఉన్న 'పప్పు' ముద్రను తొలగించడంలో ఎంతో ఉపకరించిందనడంలో సందేహం లేదు. గత ఏడాది జరిగిన కర్ణాటక ఎన్నికల్లో విజయం సాధించడంతో కాంగ్రెస్ దశ తిరిగిందని రాజకీయ విశ్లేషకులు చెబుతారు. నేతలందరూ ఐకమత్యంగా నిలబడి పోరాడితే విజయావకాశాలు పెరుగుతాయని తెలంగాణ విజయంతో అర్థమయింది. ఇదే వ్యూహాన్ని కాంగ్రెస్ దేశవ్యాప్తంగా అమలు చేయడానికి ప్రయత్నించింది. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికల ప్రకటన వెలువడింది మొదలు కాంగ్రెస్ పార్టీ ఒక కొత్త జోష్‌తో పనిచేసిందని చెప్పాలి. బీజేపీ ప్రచారానికి మాటకు మాట రీతిలో జవాబివ్వడంతోపాటు ప్రచారంలోనూ కొత్త పుంతలు తొక్కింది ఈ పార్టీ. అదే సమయంలో ప్రతిపక్షాలన్నింటినీ ఒక దగ్గర చేర్చేందుకు చేసిన ప్రయత్నాలూ ఫలించాయని చెప్పాలి. దళిత నేత మల్లికార్జున ఖర్గేను పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమించడం, ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీని ప్రకటించబోమన్న హామీల నేపథ్యంలో ఆప్, టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీ వంటివి ఇండియా కూటమిలో భాగంగా నిలిచాయి. ఎన్నికల్లోనూ ఐకమత్యంతో పోరాడాయి. అంతిమ ఫలితాలేమైనప్పటికీ కాంగ్రెస్, ఇండియా కూటముల ప్రదర్శన మునుపటి కంటే మెరుగుపడటం ఎన్నో రాజకీయ పాఠాలు నేర్పుతుంది.

# అంతుచిక్కని ఫలితం..!

**వైఎస్ జగన్ విప్లవాత్మక సంస్కరణలు, డీబీటీ ద్వారా రూ.2.70 లక్షల కోట్ల లబ్ధి, సుపరిపాలన**
**ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ నిర్వహించిన సిద్ధం సభలకు పోటెత్తిన జనసంద్రం**
**తొలి విడత ప్రచారంలో 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో జనం బ్రహ్మరథం**
**మలి విడత ప్రచారంలో మండుటెండ, ఉక్కపోతతో పోటీపడుతూ జన నీరాజనం**
**రూ.800 కోట్లతో ఉద్ధానం తాగునీటి పథకం, కిడ్నీ వ్యాధుల పరిశోధన కేంద్రం నిర్మించిన పలాసలో వైఎస్సార్‌సీపీ ఓటమి**
**రూ.500 కోట్లతో వైద్య కళాశాల, రూ.ఐదు వేల కోట్లతో పోర్టు నిర్మించిన మచిలీపట్నంలోనూ అదే ఫలితం**
**వైఎస్సార్‌సీపీ కంచుకోటలైన రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో కూటమి పాగా**
**తప్పక విజయం సాధించాల్సిన చోట్ల టీడీపీ కూటమి గెలుపుపై నివ్వెరపోతున్న విశ్లేషకులు**
**ఇంతలా టీడీపీ కూటమి విజయానికి కారణాలు అంతుచిక్కడం లేదంటోన్న రాజకీయ పండితులు**



అమరావతి: గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో వైఎస్సార్‌సీపీ ఇచ్చిన హామీల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 99% అమలు చేశారు. ఐదేళ్లుగా విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలతో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నిలిపారు. అర్హతే ప్రమాణికంగా.. వివక్ష చూపకుండా.. పారదర్శకంగా అర్హులందరికీ నవరత్నాలు సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ రూపంలో రూ.2.70 లక్షల కోట్లు జమ చేశారు. కేబినెట్ నుంచి నామినేటెడ్ వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పదవుల్లో పెద్దపీట వేసి సామాజిక న్యాయమంటే ఇదీ అని దేశానికి చాటిచెప్పారు. జిల్లాలను పునర్ వ్యవస్థీకరించి.. గ్రామ, వార్డు సచివాలయాలు-వలంటీర్ల వ్యవస్థ ద్వారా పరిపాలనను వికేంద్రీకరించి ఇంటి గుమ్మం వద్దకే ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తూ.. పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తూ యువతకు దన్నుగా నిలిచారు. సంక్షేమాభివృద్ధి పథకాలు.. సుపరిపాలన అందించిన సీఎం జగన్‌కు జనం నీరాజనాలు పలికారు. సార్వత్రిక ఎన్నికలకు శ్రేణులను సన్నద్ధం చేయడం కోసం భీమిలి, దెందులూరు, రాప్తాడు, మేదరమెట్లలలో నిర్వహించిన సిద్ధం సభలకు లక్షల సంఖ్యలో జనం పోటెత్తారు. ఉమ్మడి, తెలుగు రాష్ట్రాల చరిత్రలో రాప్తాడు, మేదరమెట్ల సిద్ధం సభలు అతి పెద్ద ప్రజాసభలుగా నిలిచాయి. ఎన్నికల తొలి విడత ప్రచారంలో భాగంగా వైఎస్ జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు జనం బ్రహ్మరథం పట్టారు. ఇందులో భాగంగా నిర్వహించిన బహిరంగ సభలకు ఊళ్లకు ఊళ్లు జనం కదలివచ్చి సంఘీభావం తెలిపారు. బస్సు యాత్రలో భాగంగా విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖపట్నం నగరాల్లో నిర్వహించిన రోడ్ షోలకు కిలో మీటర్ల పొడవున జనం బారులు తీరి.. మద్దతు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండుటెండలో జగన్ సభలకు జనం పోటెత్తారు.



ప్రజల నుంచి అపూర్వ స్పందన వచ్చినా..

సిద్ధం సభలు.. మేమంతా సిద్ధం బస్సు యాత్ర.. ఎన్నికల ప్రచార సభల్లో.. 'మీ బిడ్డ ప్రభుత్వం వల్ల మీ కుటుంబానికి మంచి జరిగి ఉంటే.. ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్లు నొక్కి ఓటు వేసి ఆశీర్వదించేందుకు మీరంతా సిద్ధమా' అని జగన్ పిలుపునిస్తే.. మేమంతా సిద్ధం సిద్ధం.. అంటూ లక్షలాది మంది ప్రజలు పిడికిళ్లు బిగించి నినదించారు. కానీ.. వైఎస్సార్‌సీపీకి దక్కాల్సిన ఎన్నికల ఫలితం టీడీపీ కూటమికి దక్కడంపై రాజకీయ విశ్లేషకులు నివ్వెరపోతున్నారు. ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ సంబంధిత వ్యాధుల సమస్య దశాబ్దాలుగా పట్టి పీడిస్తోంది. ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తూ రూ.800 కోట్లతో తాగునీటి పథకం, కిడ్నీ వ్యాధుల పరిశోధన కేంద్రం, కిడ్నీ వ్యాధుల చికిత్సకు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మించినా.. పలాస నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఓడిపోవడంపై రాజకీయ పరిశీలకులు నివ్వెరపోతున్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో రూ.8 వేల కోట్లతో 17 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని చేపట్టారు. నంద్యాల, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, విజయనగరంలలో పూర్తి చేశారు. గతేడాది నుంచే ఆ ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభమయ్యాయి. కానీ.. ఆ ఐదు నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ ఓడిపోవడంపై రాజకీయ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. మూలపేట, కాకినాడ, రామాయపట్నం, మచిలీపట్నం నియోజకవర్గాల్లో రూ.25వేల కోట్లతో పోర్టులు నిర్మిస్తున్నారు. కానీ.. ఆ పోర్టులు ఉన్న నియోజకవర్గాల్లోనూ వైఎస్సార్‌సీపీ గెలవక పోవడంపై రాజకీయ పండితులు నివ్వెరపోతున్నారు.

కంచుకోటల్లోనూ కూటమి పాగా

రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, విజయనగరం జిల్లాలు వైఎస్సార్‌సీపీకి కంచుకోటలుగా నిలుస్తూ వస్తున్నాయి. కానీ.. ఈ ఎన్నికల్లో ఆ కంచుకోటల్లోనూ ఎన్నడూ లేని రీతిలో టీడీపీ గెలుపొందడటంపై రాజకీయ పరిశీలకులు నివ్వెరపోతున్నారు. ఎన్నికల ఫలితాల్లో వైఎస్సార్‌సీపీ నిలవాల్సిన చోట్ల టీడీపీ కూటమి నిలవడంపై ఆశ్చర్యపోతున్నారు. వైఎస్సార్‌సీపీకి దక్కాల్సిన ఫలితం టీడీపీకి దక్కడానికి కారణాలు అంతుచిక్కడం లేదని రాజకీయ పండితులు వాపోతున్నారు. ఇటీవల యాక్సెస్ మై ఇండియా చర్చలో ఇండియా టుడే కన్సల్టింగ్ ఎడిటర్ రాజ్‌దీప్ సర్దేశాయ్ మాట్లాడుతూ మహిళలు, గ్రామీణులు భారీ ఎత్తున జగన్‌కు మద్దతుగా నిలిచారని చెప్పడం.. ఎన్‌డీటీవీ ప్రణయ్ రాయ్ కూడా పలు సందర్భాల్లో గ్రామీణులు, మహిళలు, మైనార్టీ లు జగన్‌కు అండగా ఉన్నారని స్పష్టం చేసిన నేపథ్యంలో ఫలితాలు ఇలా వెలువడటం సర్వత్రా ఆశ్చర్యపరుస్తోంది.



# గెలుపు, ఓటములు సహజం..
# నంబర్స్ గేమ్ కొనసాగుతుంది



లోక్‌సభ ఎన్నికల ఫలితాలతో కేంద్రంలో హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకుంది ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కార్. అయితే గత రెండు పర్యాయాల్లోనూ (2014, 2019) సొంతంగా మెజార్టీ సాధించిన కాషాయ పార్టీ.. ఈసారి మెజార్టీ(272) కంటే తక్కువ స్థానాలకే పరిమితమైంది. కేవలం 220 సీట్లను గెలుచుకున్న బీజేపీ.. ఎన్డీయే కూటమి మిత్రపక్షాల సాయంతో ముచ్చటగా మూడోసారి అధికారాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ క్రమంలో బుధవారం మోదీ 2.0లో చివరి కేంద్ర కేబినెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమేనని అన్నారు. అయితే నంబర్స్ గేమ్ మాత్రం కొనసాగుతుందని పేర్కొన్నారు. 'గత పదేళ్లలో ఎన్నో మంచి పనులు చేశాం. అదే మంచిని ఇక ముందు కూడా కొనసాగిస్తాం. గెలుపు, ఓటములు రాజకీయాల్లో భాగం నంబర్స్ గేమ్ కొనసాగుతుంది' అని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర కేబినెట్‌లోని మంత్రుల పనితనాన్ని మెచ్చుకున్నారు. పదేళ్లుగా ఎంతో కష్టపడి పనిచేసినందుకు, తమ విలువైన సేవలను అందించి ప్రభుత్వానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశం అనంతరం ప్రధాని పదవికి రాజీనామా సమర్పించేందుకు రాష్ట్రపతి భవన్‌కు మోదీ బయలుదేరారు. మోదీ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. అలాగే కొత్త ప్రభుత్వం కొలువు దీరేవరకు వరకు కొనసాగవలసిందిగా మోదీ, మంత్రిమండలిని కోరినట్లు రాష్ట్రపతి భవన్ ఒక ప్రకటనలో తెలిపింది. శనివారం మూడోసారి ప్రధానిగా పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## ఏపీ అసెంబ్లీ రద్దు- గవర్నర్ నోటిఫికేషన్ జారీ..!




ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసి ఫలితాలు కూడా వెలువడ్డాయి. వైసీపీ ప్రభుత్వం స్థానంలో కొత్తగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాబోతోంది. దీంతో ఓవైపు ప్రభుత్వ ఏర్పాటు చర్యలు కొనసాగుతుండగా.. మరోవైపు ప్రస్తుతం ఉన్న అసెంబ్లీని గవర్నర్ రద్దు చేశారు. కొత్త అసెంబ్లీ ఏర్పాటుకు వీలుగా ప్రస్తుతం ఉన్న అసెంబ్లీని రద్దు చేస్తూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అధికారికంగా నోటిఫికేషన్ విడుదలైంది. ప్రతీ ఐదేళ్లకోసారి రాష్ట్రంలో అసెంబ్లీ పదవీకాలం ముగియగానే దాన్ని రద్దు చేసి కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులతో అసెంబ్లీని ఏర్పాటు చేయడం ఆనవాయితీ. దీని ప్రకారం ప్రస్తుత అసెంబ్లీని రద్దు చేశారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణస్వీకారం చేయించి కొత్త అసెంబ్లీని ఏర్పాటు చేస్తారు. దీంతో త్వరలో అసెంబ్లీ తొలి సమావేశాలు నిర్వహించబోతున్నారు. ఇందుకు వీలుగా గవర్నర్ ఆదేశాల మేరకు అసెంబ్లీ సచివాలయం చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలో గతంలో అసెంబ్లీ సమావేశాలు ఏకపక్షంగా జరిగేవి. దీనికి ప్రధాన కారణం రాష్ట్రంలో రెండు పార్టీలు మాత్రమే ప్రాతినిధ్యం కలిగి ఉన్నాయి. మూడో పార్టీ జనసేన తరపున ఓ ఎమ్మెల్యే గెలిచినా ఆయన ఆ తర్వాత అధికార వైసీపీలోకి ఫిరాయించారు. ఈసారి మాత్రం నాలుగు పార్టీల సభ్యులు అసెంబ్లీలో దర్శనమివ్వబోతున్నారు. ఇందులో అధికార టీడీపీ, జనసేన, బీజేపీతో పాటు విపక్ష వైసీపీ సభ్యులు కూడా ఉండబోతున్నారు.

## డిసెంబర్ 09న తెలంగాణ తల్లి ఉత్సవాలను నిర్వహిస్తాం



పదేళ్ల సుదీర్ఘ కాలం తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ 63 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన పార్టీగా దేశం అంతటా తెలిసేలా తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ ప్రణాళికలు రూపొందిస్తోంది. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఎన్నికల కోడ్ ఉండటంతో స్వేచ్ఛగా ఉత్సవాలను స్వేచ్ఛగా నిర్వహించ లేదనే భావనతో ఉన్న ప్రభుత్వం డిసెంబర్ 9న అంటే కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా సచివాలయంలోని అన్ని కార్యాలయాల్లో తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇక అదేరోజు తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించబోతున్నామని స్పష్టం చేశారు. అయితే, ఉత్సవాలకు సోనియాగాంధీని ఆహ్వానిస్తున్నామని వెల్లడించారు. ఇక సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇక నంచి ప్రతి ఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## ఎన్డీయే భేటీకి హాజరవుతున్న పార్టీలు ఇవే..



జూన్ 8న నరేంద్ర మోడీ భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉందని వర్గాలు తెలిపాయి. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు 543 స్థానాల్లో బీజేపీ 240, కాంగ్రెస్ 99 స్థానాలు గెలుచుకున్నట్లు భారత ఎన్నికల సంఘం వెల్లడించింది. బుధవారం తెల్లవారుజామున వెలువడిన తుది లెక్కల ప్రకారం, లోక్‌సభలో బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డిఎ) మెజారిటీతో వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ సిద్ధంగా ఉన్నారు. దేశవ్యాప్తంగా నిన్న వచ్చిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చాలా ఆసక్తి రేపాయి. ఏపీలో అయితే పాత రికార్డులన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. అటు కేంద్రంలో బీజేపీ మళ్లీ ఎన్డీయే పక్షాలతో అధికారంలోకి వస్తున్నట్లు కనిపిస్తున్నా.. ఎక్కడో ఒకింత టెన్షన్ ఉంది. ఎన్డీయే నుంచి టీడీపీ, జేడీయూ లాంటి మిత్రపక్షాలు కటీఫ్ చెబితే.. అప్పుడు బీజేపీకి అధికారం చేపట్టడం కష్టమవుతుంది. బేరసారాలు చేపట్టాల్సి వస్తుంది. ఇది బీజేపీకి ఇబ్బందికర పరిణామమే. మరోవైపు కాంగ్రెస్ దూసుకొచ్చింది. ఇండియా కూటమి మంచి పెర్ఫార్మెన్స్ చేసింది. ఇంకాస్త కష్టపడి ఉంటే.. వాళ్లే అధికారంలోకి వచ్చేవాళ్లు అనే టాక్ వినిపిస్తోంది. కొన్ని మీడియా సంస్థలు అతిగా మోదీ ప్రచారం చెయ్యడం వల్లే.. ఇండియా కూటమి కొద్దిలా అధికారాన్ని చేజార్చుకుంది అనే విశ్లేషణలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. ఇక ఇవాళ చాలా డెవలప్‌మెంట్స్ ఉంటాయి. ఇటు ఏపీలో, అటు కేంద్రంలో మళ్లీ ప్రభుత్వాల ఏర్పాటు కోసం ప్రక్రియ మొదలవుతుంది. జూన్ 9 ప్రమాణ స్వీకారాలు ఉంటాయి అంటున్నారు కాబట్టి.. మరో మూడు రోజుల్లో అన్నీ సెట్ చేసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలతోపాటూ.. దేశవ్యాప్తంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పేరు మారు మోగుతోంది. దేశంలో మరే పార్టీకీ లేని విధంగా ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించి జనసేన పార్టీ దుమ్మురేపింది. ఈ విజయం చరిత్రాత్మకమైనది. అందుకే జనసేన పార్టీ కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానుల ఆనందానికి బ్రేకుల్లేవు. మరోవైపు ఫ్యాన్ రెక్కలు విరిగిపోయాయి. కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేదు. ఈ రేంజ్‌లో ప్రజలు ఆగ్రహం చూపిస్తారని, జగన్ కూడా ఊహించలేదు. ఇక ఆ పార్టీ ఐదేళ్లపాటూ.. ఓ చిన్న ప్రతిపక్ష పార్టీగా కొనసాగే పరిస్థితి వచ్చేసింది. మరోవైపు జనసేన.. ఏపీ అసెంబ్లీలో రెండో పెద్ద పార్టీగా అవతరించింది.

# కేంద్రంలో దోబూచులాట!



హైదరాబాద్, : కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేనా? లేక కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూట మా అనేది యావత్ భారతావనిని ఉత్కంఠకు గురిచేస్తున్నది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను ఎన్డీయే గెలుచుకున్నప్పటికీ, బీజేపీకి సొంతంగా ప్రభుత్వ ఏర్పాటుకు సీట్లు రాకపోవడమే అందుకు కారణం. ఈ పరిణామాలే ఇండియా కూటమిలో ఆశలు రేపుతున్నాయి. ఎన్డీయేలోని భాగస్వామ్య పక్షాలు ఒకప్పుడు కాంగ్రెస్ కూటమిలోనివే కావడంతో వేగంగా పావులు కదుపుతున్నది. భాగస్వామ్య పక్షాలతో బుధవారం భేటీ కాను న్నట్టు కాంగ్రెస్ చీఫ్ ఖర్గే మీడియాకు తెలిపారు. చర్చల అనంతరం తమ కార్యాచరణపై స్పష్టత వస్తుందని తెలిపారు. ఈ పరిణామాలను చూస్తే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు కు ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోవడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదని అర్థమవుతున్నది.

### ఇండియా కూటమి పావులు

'మేం (ఇండియా కూటమి) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలమన్న విశ్వాసంతో ఉన్నాం' అని కాంగ్రెస్ కీలక నేత పవన్‌ఖేరా చేసిన వ్యాఖ్యలు రాజకీయ వరాల్లో ఆసక్తి రేపుతున్నాయి. ఎన్డీయేతో ఉన్న పక్షాలు మీతో టచ్‌లో ఉన్నా యా? అని ఢిల్లీలో పవన్‌ఖేరాను మీడియా ప్రశ్నించగా, 'తెరవెనుక జరుగుతున్న ప్రతీ విషయాన్ని బహిరంగపరచలేం' అని వ్యాఖ్యానించి అనుమానాలను మరింత బలపరిచారు. ఇండియా కూటమి ఏర్పాటులో కీలక భూమిక పోషించిన జేడీయూ నేత, బీహార్ సీఎం నితీశ్‌కుమార్ ఆ తర్వాత ఎన్డీయేలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలకు ముందు రోజు ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్ చేసిన ప్రకటన ఎన్డీయేలో ప్రకంపనలు రేపుతున్నది 'తన పార్టీని కాపాడుకునేందుకు నితీశ్‌కుమార్ ఏమైనా చేస్తారు. ఫలితాలు వెలువడిన తర్వాత ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకోవచ్చు' అని చేసిన వ్యాఖ్యలు, నితీశ్‌కుమార్ ఇండియా కూటమిలోకి తిరిగి వచ్చే అవకాశం లేకపోలేదని చెప్పకనే చెప్పాయి. నితీశ్ వెళ్తే ఆయనతోపాటు ఎన్డీయే మిత్రపక్షమైన టీడీపీ కూడా ఆ దిశగా ఆలోచించే అవకాశం లేకపోలేదని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు. బీహార్‌లో నితీశ్‌కుమార్ ప్రభుత్వానికి గతంలో కాంగ్రెస్ మద్దతు ఇచ్చింది. మరోవైపు, కేం ద్రంలో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే టీడీపీ మద్దతు తప్పనిసరి. జేడీయూ, టీడీపీ రెండూ కాంగ్రెస్‌కు పాతమిత్రులే.

### నితీశ్‌కుమార్‌కు ఉప ప్రధాని ఎర

బీహార్ సీఎం నితీశ్‌కుమార్‌ను తిరిగి ఇండి యా కూటమిలోకి తీసుకురావడానికి కాంగ్రెస్ కూటమి నేతలు పావులు కదుపుతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. నితీశ్‌కుమార్ ఇం డియా కూటమిలోకి వస్తే ఆయనకు ఉప ప్రధా ని పోస్టును ఆఫర్ చేసినట్టు ప్రచారం జరుగుతున్నది. నితీశ్‌తో ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ మంతనాలు సాగిస్తున్నారని సమాచారం. ఇం డియా కూటమిలో లేకపోయినా మమత తన మద్దతు ప్రకటించారు. నితీశ్‌కుమార్‌తోపాటు, ఏపీలో 16 సీట్లు గెలిచిన టీడీపీ అధినేత చం ద్రబాబును ఇండియా కూటమిలోకి రప్పించడానికి మమత ప్రయత్నిస్తున్నట్టు సమాచా రం. కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇప్పటికే రంగంలోకి దిగి చంద్రబాబుతో మంతనాలు సాగిస్తున్నట్టు తెలిసింది. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా రంగంలోకి దిగినట్టు సమాచారం. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ద్వారా చంద్రబాబుతో డీకే శివకుమార్ సంప్రదింపులు జరుపుతున్నారని కూడా చెప్తున్నారు.

### బాబు చేజారకుండా బీజేపీ యత్నాలు

కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటులో టీ డీపీ మద్దతు కీలకంగా మారడంతో బీజేపీ అప్రమత్తమైంది. చంద్రబాబు తమ కూటమిలోనే ఉన్నా ఆయన 'చే'జారిపోకుండా ప్రధాని మోదీ, అమిత్‌షా స్వయంగా ఫో న్‌చేసి మాట్లాడినట్టు తెలిసింది. టీడీపీ విజయానికి శుభాకాంక్షలు తెలిపే సాకుతో పనిలోపనిగా చంద్రబాబుకు ఎన్డీయే కన్వీనర్ పోస్టు ఆఫర్ చేసినట్టు కూడా టీడీపీ వర్గాల ద్వారా తెలిసింది.

# 'మల్కాజిగిరి' కొంపముంచింది..!

కాంగ్రెస్లో సమన్వయ లోపం- బీఆర్ఎస్ నుంచి క్రాస్ ఓటింగ్

మినీ ఇండియాలో బీజేపీ ఘన విజయం

ఇదీ 'ఈటల' విజయ రహస్యం



'మల్కాజిగిరి' పార్లమెంట్ సెగ్మెంట్ రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల కొంప ముంచింది. కాంగ్రెస్లో సమన్వయ లోపం, బీఆర్ఎస్ క్రాస్ ఓటింగ్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు బీజేపీకి కలిసొచ్చాయి. ఈ సెగ్మెంట్ను బీఆర్ఎస్ అధిష్టానం పెద్దగా పట్టించుకోకపోగా.. కాంగ్రెస్ నేతలు గెలుస్తామనే ధీమాతో ఉండి పెద్దగా దృష్టి సారించకపోవడం ఈటల రాజేందర్ విజయానికి మార్గం సులువైంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో మూడో స్థానానికే పరిమితమైన బీజేపీ.. ఈసారి ఘన విజయం సాధించడమంటే.. కాంగ్రెస్, బీఆర్ఎస్ తప్పిదాలే కారణం అనే చర్చ నడుస్తోంది. సిట్టింగ్ ఎంపీ, సీఎం రేవంత్రెడ్డి చరిష్మాతో మల్కాజిగిరిలో బయటపడతామని కాంగ్రెస్ పార్టీ నేతలు భావించినా.. సీన్ రివర్స్ అయ్యింది. నియోజకవర్గాల ఇన్చార్జీల సమన్వయ లోపం, ఎంపీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్రెడ్డి ప్రచార శైలి పెరగకపోవడంతో నష్టం జరిగింది. పార్టీలో చేరిన కొద్ది సమయంలోనే టికెట్ రావడంతో స్థానికంగా కాంగ్రెస్ నాయకత్వం సీరియస్గా పట్టించుకోలేదనీ తెలుస్తోంది. ఇదే తరుణంలో అభ్యర్థి సైతం ఓటర్లతో సకాలంలో మమేకం కావడంలో విఫలమయ్యారు. దీనికితోడు పార్లమెంట్ ఇన్చార్జ్‌గా ఉన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఎక్కువ సమయం కేటాయించలేదన్న అభిప్రాయం ఆ పార్టీలో వ్యక్తమవుతోంది. మైనంపల్లి మల్కాజిగిరికి ఇన్చార్జీయే అయినా.. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్పైనే ఎక్కువ ఫోకస్ పెట్టారని అంటున్నారు. వారంలో నాలుగు రోజులు మెదక్లో.. మూడ్రోజులు మల్కాజిగిరిలో ప్రచారం చేయడంతో కాంగ్రెస్ రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చిందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ల్కాజిగిరిలో మైనంపల్లి, సీఎం పాచికలు పారకపోగా.. సుపరిచితుడైన పట్నం మహేందర్రెడ్డిపై సైతం నమ్మకం లేకపోవడంతో ప్రజలు కాంగ్రెస్ను తిరస్కరించారు.

### కొంప ముంచిన కేటీఆర్ వ్యాఖ్యలు

మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అందరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే.. కష్టపడితే పనిచేస్తే 'ఎంపీ' గెలుపు పెద్ద కష్టమేమీ కాదు.. గెలుపు బాధ్యత ఎమ్మెల్యేలదే అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పదే పదే చెప్పినా.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఆ దిశగా పని చేయలేదనేది పార్లమెంట్ ఫలితాలను బట్టి చూస్తే స్పష్టంగా తెలిసిపోతుంది. 'మల్కాజిగిరిలో పట్నం సునిత, సికింద్రాబాద్లో దానం నాగేందర్, చేవేళ్లలో రంజిత్రెడ్డికి మాత్రం ఓట్లు వేయొద్దు' అని బీఆర్ఎస్ నాయకత్వం చెప్పడం.. ఎవరికి ఓటు వేసి గెలిపించాలనే సరైన దిశానిర్దేశం చేయకపోవడం కూడా బీజేపీకి అనుకూలంగా పని చేసింది.ఈ వ్యాఖ్యలను ఆదర్శంగా తీసుకున్న పార్టీ క్యాడర్ బీజేపీకి క్రాస్ ఓటింగ్ చేశారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇక గెలిచినా తమ పార్టీ అధికారంలో లేకపోవడంతో నిరాశకు గురైన ఎమ్మెల్యేలు, ఆ దిశగా కృషి చేయనట్టుగా చర్చ నడుస్తోంది. దీనికి తోడు 'రాష్ట్రం, కేంద్రంలో ఎలాగూ అధికారంలో లేము.. ఈ ఎంపీ గెలిచి ఏం చేస్తాం' అనే ఆలోచనలు పార్టీ క్యాడర్కు రావడంతో గంపగుత్తగా బీజేపీకి క్రాస్ ఓటింగ్ చేసినట్టు చర్చ నడుస్తోంది.

### ఈటలకు కలిసొచ్చిందిలా..

మల్కాజిగిరి సెగ్మెంట్కు ఇప్పటి వరకు మూడు సార్లు ఎన్నికలు జరగ్గా.. గడిచిన రెండుసార్లు బీజేపీ మూడో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కానీ మూడోసారి విజయం సాధించింది. ఈటల రాజేందర్ బీఆర్ఎస్ నుంచి బయటికి రావడం, హుజురాబాద్, గజ్వేల్ రెండు నియోజకవర్గాల్లో పోటీ చేసి ఓటమిపాలు కావడం లాంటి సింపతి ఆయన గెలుపునకు కారణంగా తెలుస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను త్వరగా ప్రకటించకపోవడం, బలమైన నాయకులను బరిలో దించకపోవడం, కాంగ్రెస్లో అంతర్గత కుమ్ములాటలు, సమన్వయ లోపం బీజేపీకి కలిసి వచ్చిన మరో అంశంగా చెప్పొచ్చు. దీనికి తోడు ఎంపీ అభ్యర్థి తరపు వారు సైతం నియోజకవర్గాల ఇన్చార్జ్‌లు, రెండో స్థాయి లీడర్లను సమన్వయ పర్చడంలో విఫలమయ్యారు. టికెట్ ఆశించి భంగపడిన కాంగ్రెస్ నేతలు సైతం ప్రచారంలో పెద్దగా కనిపించకపోగా.. కొన్ని ఏరియాలకే పరిమితం కావడం బీజేపీకి కలిసి వచ్చింది. చాలాకాలం ఈటల రాజేందర్ బీఆర్ఎస్లో కొనసాగినందున ఆ పార్టీ క్యాడర్ కొంత బీజేపీకి క్రాస్ ఓటింగ్ చేసినట్టుగా సమాచారం. ఉప్పల్, మేడ్చల్, మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎక్కువగా క్రాస్ ఓటింగ్ జరిగినట్టు చర్చ నడుస్తోంది.

# కరీంనగర్లో మళ్లీ 'బండి'

### రెండుసార్లూ కలిసొచ్చిన రెండు ప్రధాన పార్టీల క్రాస్ ఓటింగ్- 2019లో కాంగ్రెస్, ప్రస్తుత ఎన్నికల్లో బీఆర్ఎస్ క్రాస్ ఓటింగ్



కరీంనగర్ సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్ మరోమారు విజయం అందుకున్నారు. వరుసగా రెండు సార్లు విజయాన్ని అందుకున్న ఆయనకు గతం కంటే ఈసారి మెజార్టీ పెరగడం గమనార్హం. ఇక్కడి ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య నెలకొన్న వైరం.. రెండుసార్లు ఆయనకు విజయాన్ని కట్టబెట్టింది. ఎన్నికల ప్రారంభం నుంచి మూడు ప్రధానపార్టీలు హోరాహోరీగా ప్రచారాన్ని నిర్వహించినా.. చివరి క్షణాల్లో పోలింగ్ నాటికి పరిణామాలు తారుమారవడం గమనార్హం. 2019లో బీఆర్ఎస్ను ఓడించాలని కాంగ్రెస్, 2024లో కాంగ్రెస్ను ఓడించాలని బీఆర్ఎస్ శ్రేణులు చేసిన క్రాస్ ఓటింగ్ ఫలితమే సంజరు గెలుపు నల్లేరు మీద నడకలా సాగిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కరీంనగర్ ఓటర్లు ఎప్పుడూ విభిన్న తీర్పునే ఇచ్చారు. ఇక్కడి ఎంపీలను రెండోమారు ఎన్నుకున్న దాఖలాలు లేవు. అయితే 2019 ఎన్నికల నుంచి మాత్రం ఇక్కడి రాజకీయ పరిస్థితులు, రెండు ప్రధాన పార్టీల మధ్య వైరం బీజేపీ అభ్యర్థి సంజరుని రెండుసార్లు గెలిపించాయి. 2019 ఎన్నికల నాటి పరిస్థితులను ఓసారి పరిశీలిస్తే.. అంతకంటే ఆర్నెళ్ల కిందట ముందస్తు ఎన్నికలకు పోయి రాష్ట్రంలో భారీ మెజార్టీ సీట్లు సాధించి బీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చింది. 2014, 2018 రెండు ఎన్నికల్లోనూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాలనూ క్లీన్ స్వీప్ చేస్తూ వచ్చింది. దాంతో అసెంబ్లీ ఎన్నికల తరువాత ఆర్నెళ్లకే వచ్చిన 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ను ఎలాగైనా ఓడించాలని కాంగ్రెస్ కంకణం కట్టుకుంది. ఆ సమయంలో బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్కు 4,08,768 ఓట్లు రాగా.. కాంగ్రెస్కు 1,79,258 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. దాదాపు 60శాతం కాంగ్రెస్ ఓటింగ్ అంతా క్రాస్ ఓటింగ్ రూపంలో బీజేపీకి మళ్లింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నడూ కనీసం ఖాతా తెరవని బీజేపీ.. ఆ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజరుకి ఏకంగా 4,98,276ఓట్లు పోలై 89, 508 ఓట్ల మెజార్టీతో గెలిచింది. ఇప్పుడు 2019 సీన్ మళ్లీ రిపీట్ అయిందనే చెప్పొచ్చు. అయితే, గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి క్రాస్ ఓటింగ్ సంజరుకి కలిసొస్తే.. ఈసారి బీఆర్ఎస్ నుంచి వచ్చిన క్రాస్ ఓటింగ్ విజయాన్ని కట్టబెట్టింది. అందుకు మొన్నటి అసెంబ్లీలో ఆయా పార్టీలు సాధిం చిన మొత్తం ఓట్లు.. ఇప్పుడు పార్లమెంట్లో పోలైన ఓట్ల తేడానే అద్దం పడుతోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కలిపి కాంగ్రెస్కు 5,12,352ఓట్లు రాగా నాలుగు స్థానాల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ పార్టీకి ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కలిపి 5,17,601ఓట్లు రాగా.. మూడు స్థానాల్లో గెలిచింది. బీజేపీ ఏ ఒక్క స్థానం లోనూ ఖాతా తెరవకపోగా.. ఏడు సెగ్మెంట్లలో కలిపి 2,50,400ఓట్లు మాత్రమే వచ్చాయి. అయితే, సరిగ్గా ఆర్నెళ్ల తరువాత జరిగిన పార్లమెంట్ పోలింగ్లో ఆయా ప్రధాన పార్టీలకు వచ్చిన ఓట్ల తేడాను చూస్తే ఈసారి బీఆర్ఎస్ నుంచి బీజేపీకి క్రాస్ ఓటింగ్ జరిగినట్టు స్పష్టమవుతోంది. ఈ ఎన్నికల్లో ఏకంగా 5,85,116ఓట్లు సాధించి.. 2,25,209ఓట్ల మెజార్టీతో సంజరు మరోమారు విజయం సాధించారు. అయితే నలుగురు ఎమ్మెల్యేలు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం వంటి పరిస్థితుల్లో అభ్యర్థిని ఆలస్యంగా ప్రకటించినా.. క్షేత్రస్థాయిలో పని చేసినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్లూ సాధించకపోగా 3,59,907ఓట్లు మాత్రమే సాధించింది. ఇదే సమయంలో గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నాయని భావించిన బీఆర్ఎస్ చివరి నిమిషంలో పోలింగ్ సమ యానికి చేతులెత్తేసిందిజ ఈ పార్టీ అసెంబ్లీ పోరులో సాధించిన 5,17,601ఓట్లలో 2,82,163 ఓట్లు మాత్రమే సాధించి మూడోస్థానంలో నిలిచింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ను పార్లమెంట్లో ఓడించాలని భావించిన క్షేత్రస్థాయి బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున బీజేపీకి క్రాస్ఓటింగ్ చేయించారన్న విమర్శలకు ఈ ఎన్నికల ఫలితాలు అద్దం పడుతుండటం గమనార్హం.